



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం 7, జూలై, 2025




# అక్క ఆక్రమణలకు అడ్డేలేదా?

- పభుత్వ భూములను అమ్ముకుంటున్న "అక్క"?
- అమాయక ప్రజలను రెచ్చగొడుతున్న వైనం
- వార్తలు రాసిన విలేకరిపై దాడులు
- కేసులు మీకు.... భూములు నాకు అంటున్న "అక్క"!
- "అక్క"కు అండగా పార్టీ?

చర్ల, సూర్య (మేజర్ న్యూస్)- తాను ఆక్రమించిన ప్రభుత్వ భూములను కాపాడుకోవడానికి విలేకరిపై హత్యాయత్నం చేసిన, చేపించిన ఒక "పెద్దక్క" భూ కబ్జాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. అమాయక ప్రజలను రెచ్చగొట్టడం, ప్రభుత్వ భూముల్లో పాకలు వేయించి ఆ తర్వాత అమ్ముకుంటున్న పెద్దక్క ప్రశ్నించిన వారిపై అబద్ధపు ఆరోపణలు చేయడం, హత్యాయత్నాలు చేయడంలో కూడా వెనుకాడడం లేదు. చర్ల మండల కేంద్రంలోని 117 సర్వే నెంబర్లోని ప్రభుత్వ భూమిని "ఇది నాది" అంటూ కబ్జా చేసిన అక్క ఇంటి స్థలం లేని దళితులు మేము కూడా పాక వేసుకొని ఉంటాము అని అడిగితే ఇది ఏజెన్సీ ఏరియా ఇక్కడ ప్రభుత్వ భూములు గిరిజనులకు మాత్రమే అని, గిరిజనులు అడిగితే పట్టా ఉన్నవారికి మాత్రమే ఇక్కడ స్థలం ఉంటుంది.

వివరాలు 2లో..



## నాగభరణ అలంకరణలో నిలదీశ్వరుడు

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ : పెనుబల్లి మండలం శ్రీ నీలాద్రీ శ్వర స్వామి వారి దేవస్థానం నందు నీలాద్రి, శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, ఉత్తరాయణం , ఆషాడమాసం, శుక్లపక్షం , ఏకాదశి తిథి, ఆదివారం తొలి ఏకాదశి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు కోనేట్లో స్నానమాచరించి శ్రీ నీలాద్రిశ్వర స్వామి వారికి పంచామృతాలతో అభిషేకము అర్చనలు  నిర్వహించారు. అభిషేకాల అనంతరం స్వామి వారు ఇత్తడి నాగ భరణ అలంకరణ లో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించారు.



# రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి ఇల్లు, ఆత్మగౌరవమే లక్ష్యం



ఖమ్మం బ్యూరో /మధిర, సూర్య మేజర్ న్యూస్ : ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలతో పుట్టగతులు ఉండవని ప్రతిపక్షాలు ఆందోళన చెందుతున్నాయి, కుట్రలు పన్నుతున్నాయి... ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ప్రజల కోసం ప్రజా ప్రభుత్వం నిటారుగా నిలబడి పని చేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం మధిరలో ట్యాంక్ బండ్ విస్తరణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. రాష్ట్రంలో కోటి పది లక్షల కుటుంబాలు ఉండగా 93 లక్షల కుటుంబాలకు ఏదో ఒక సంక్షేమ కార్యక్రమాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం అందిస్తుందని వివరించారు. పుట్టిన బిడ్డ నుంచి వృద్ధిడి వరకూ ఏదో ఒక సంక్షేమ కార్యక్రమం కేవలం ఏడాదిన్నర కాలంలోనే అందించాం అన్నారు.

2వ పేజీలో...

- ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ప్రజల కోసం నిటారుగా నిలబడతాం
- ఇందిరమ్మ ఇళ్ల కోసం ఒక్క ఏడాదిలో 22 వేల కోట్లు ఖర్చు చేయడం దేశంలోనే ఓ రికార్డు
- ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



# పారదర్శకంగానే లబ్ధిదారుల ఎంపిక

- దళారుల మాటలకు మోసపోకండి
- దశల వారీగా అర్హులందరికీ ఇళ్లు
- కొన్ని సమస్యలున్నాయి పరిష్కరించండి
- ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగానే జరిగిందని, దశలవారీగా అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని కొత్తగూడెం శాసన సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల తొలివిడతలో భాగంగా లబ్ధిదారులకు హక్కుపత్రాలు, నిర్వాసితులకు పట్టాలు పంపిణీ కార్యక్రమం ఆదివారం కొత్తగూడెం క్లబ్లో మంత్రి చేతుల మీదుగా జరిగింది. ముందుగా ఎంఎల్ఏ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సూచనల మేరకు లబ్దిదారుల ఎంపిక జరిగిందన్నారు.

2లో

# రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి ఇల్లు, ఆత్మగౌరవమే లక్ష్యం





మొదటి పేజీ తరువాయి

ప్రజల అవసరాలను ఓట్లుగా మార్చుకొని గత పది సంవత్సరాలు పరిపాలించిన వారు వారి అవసరాలు తీర్చుకున్నారు తప్ప ప్రజల ఇబ్బందులు తీర్చలేదని డిప్యూటీ సీఎం ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. 10 సంవత్సరాలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లకు బిల్లులు కూడా మంజూరు చేయలేదని, పాలకులుగా విలాసవంతమైన జీవితాలు గడిపారు రాష్ట్రం పై పడి దోచుకున్నారు తప్ప ప్రజల కష్టాలను పట్టించుకోలేదు అన్నారు. టిఆర్ఎస్ నేతలు 10 సంవత్సరాల పాలనా కాలంలో పేదలకు ఇల్లు కడితే ఇవాళ ఇందిరమ్మ ఇళ్ల కోసం వేల కోట్లు ఖర్చు చేయాల్సిన అవసరం ఏర్పడేది కాదు అన్నారు. పది సంవత్సరాలు ఈ రాష్ట్రంపై పడి దోచుకుంది కాక రాష్ట్ర ప్రజలను తాకట్టు పెట్టి లక్షల కోట్లు అప్పులు తెచ్చారు, వారు తెచ్చిన అప్పులకు పది సంవత్సరాల తరువాత చెల్లింపులు చేసేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈరోజు వారు తెచ్చిన అప్పులకు అసలు, వడ్డీలు కట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని డిప్యూటీ సీఎం వివరించారు. చిన్నాభిన్నమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ ఒకటి తర్వాత ఒకటి సంక్షేమ పథకాన్ని అమలు చేసుకుంటూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ రోజుకు 18 గంటల పాటు పనిచేస్తూ రూపాయి రూపాయి పోగు చేసి ప్రతి పైసా పేదల కోసం ఖర్చు పెడుతున్నాం అన్నారు. గత దశాబ్ద కాలంగా ఇళ్ల కోసం పేదవారు కళ్ళు కాయలు కాసేలా చూసిచూసి అలసిపోయారు, ఇందిరమ్మ ప్రభుత్వం వస్తేనే ఇంటి కల నిజమవుతుందని ప్రజా ప్రభుత్వాన్ని తీసుకువచ్చారని తెలిపారు. ప్రజలు కోరుకున్న విధంగా ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే ఒక్కో ఇంటికీ 5 లక్షల రూపాయలు ఖర్చు చేసి రాష్ట్ర వ్యాప్తంగా మొదటి దశలో నాలుగున్నర లక్షల ఇళ్లను ఈ ఏడాది నిర్మిస్తున్నాం అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం మొదటి ఏడాది 22,500 కోట్లు ఖర్చు చేస్తున్నాం పేదల ఇళ్ల కోసం ఒక ఏడాదిలో ఇంత పెద్ద మొత్తంలో దేశంలోని ఏ రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేయడం లేదని తెలిపారు. మనసున్న ప్రభుత్వం పేదల బాధలను అర్థం చేసుకొని, కేవలం కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులకు మాత్రమే కాకుండా నిజమైన పేద వాళ్ళందరికీ ఇల్లు నిర్మించి ఇస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కార్యక్రమం ఒక్క రోజులో తీసుకుంది కాదు అన్నారు, ఎన్నికల ముందు పిసిసి అధ్యక్షుడు హోదాలో సీఎం రేవంత్ రెడ్డి కొన్నిచోట్ల పాదయాత్ర మరికొన్ని చోట్ల బహిరంగ సభలు నిర్వహించగా, ప్రతిపక్ష నేతగా తాను ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు నాలుగు నెలలపాటు పీపుల్స్ మార్చ్ పేరిట నడివేసవిలో సుదీర్ఘ పాదయాత్ర చేశానని ఆ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఇల్లు లేక పేదలు పడుతున్న బాధలు గుర్తించి నిజమైన పేదలందరికీ ఇల్లు నిర్మిస్తామని మాట ఇచ్చిన విషయాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుర్తు చేశారు. పేదవాడు ఇల్లు కట్టుకోవడం అనేది ఓ సుదీర్ఘ కల, కొద్దిమంది ఈ కల నెరవేరకుండానే ప్రాణాలు కోల్పోయారు అని డిప్యూటీ సీఎం తెలిపారు. అందుకే ఇందిరమ్మ రాజ్యంలో ఇల్లు లేని పేదవారు ఏ ఒక్కరూ ఉండకూడదని, ప్రతి ఒక్కరూ ఆత్మగౌరవంతో బతికేందుకు ఎన్ని వేల కోట్లు అయినా ఖర్చు పెట్టేందుకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు. ఇల్లు లేని పేదలు, కూలీలు తాత్కాలిక నివాసాలకు కిటికీలు, తలుపులు లేకుండా పడిన ఇబ్బందులను పాదయాత్ర సమయంలో తన చేయి పట్టుకుని చూపించిన ఉదంతాలను తాను ఇంకా మరవలేదు అన్నారు. తలుపులు కిటికీలు లేక బడికి పోయిన బిడ్డ కోసం వండిన అన్నాన్ని కుక్కలు తిని పోయిన దయనీయమైన పరిస్థితులను తన పాదయాత్ర సమయంలో పేదలు వివరించిన విషయాన్ని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. ప్రజల అవసరాల ఎజెండాగా ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుంది రాష్ట్రంలో 1కోటి 12 లక్షల కుటుంబాలు ఉండగా 93 లక్షల కుటుంబాలకు రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం అందిస్తున్నాం అన్నారు. రేషన్ బియ్యం వండుకునేందుకు పేదల కోసం 500 కే గ్యాస్ సిలిండర్ అందజేస్తున్నామని, పేదవారిపై భారం పడకుండా 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ పంపిణీ చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వివరించారు. వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు పెన్షన్లు పంపిణీ చేస్తున్న పని చేసుకునే ఓపిక ఉన్న వారి కోసం ఉపాధి కార్డు ఇచ్చి 100 రోజుల పని కల్పిస్తున్నాం, ఇంట్లో చదువుకునే పిల్లలు ఉంటే రెసిడెన్షియల్ విద్యార్థులకు 40 శాతం డైట్ 200 శాతం కాస్మోటిక్స్ చార్జీలు పెంచామని తెలిపారు. కాలేజీలకు వెళ్లే పిల్లల కోసం ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని అమలు చేస్తున్నాం, చదువు పూర్తి చేసుకున్న వారి కోసం 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని వివరించారు. చదువుకున్నప్పటికీ ప్రభుత్వ ఉద్యోగం రాక శక్తి, ఆసక్తి ఉన్న యువత కోసం 8,000 కోట్లతో రాజీవ్ యువ వికాసం అనే స్వయం ఉపాధి పథకాన్ని తీసుకువస్తున్నాం అని డిప్యూటీ సీఎం అన్నారు. ఇంట్లో వారికి ఆరోగ్యం బాగా లేకపోతే 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా వైద్యం చేయించుకునే అవకాశాన్ని ప్రజా ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. రైతులు పండించిన పంటకు మద్దతు ధర తోపాటు సన్న ధాన్యం పండించిన రైతులకు బోనస్ కింద క్వింటాకు 500 రూపాయలు చెల్లిస్తున్నాం అన్నారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే రెండు లక్షల వరకు రైతులకు రుణమాఫీ చేశాం ఇందుకోసం 21 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. రుణమాఫీ తో పాటు పెట్టుబడి సాయం కింద ప్రతి సంవత్సరం సీజన్ కు 6,000 చొప్పున 12 వేల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నాం, ఈ వానాకాలం సీజన్ కు తొమ్మిది రోజుల వ్యవధిలోనే తొమ్మిది వేల కోట్లు రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేవలం రైతు భరోసా కోసం నేటి వరకు 17,500 కోట్లు వెచ్చించినట్టు తెలిపారు. మహిళలను మహారాణులుగా కొలవాలని మన నాగరికత, సంస్కృతి చెబుతుందనీ డిప్యూటీ సీఎం అన్నారు. మహిళల కోసం ఇందిరా క్రాంతి పదం ద్వారా డ్వాక్రా సంఘాలకు ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి సంవత్సరం 21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందించాం ఐదు సంవత్సరాల కాలంలో కనీసం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముందుకు పోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 5 మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగానే లబ్ధిదారుల ఎంపిక





మొదటి పేజీ తరువాయి

తాము ఇళ్ళిపిస్తామంటూ ఎవరైన డబ్బులు డిమాండ్ చేస్తే ప్రజలు వెంటనే పోలీస్ కేసులు పెట్టాలని సూచించారు. పేదలకు న్యాయం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్తగూడెం నియోజకవర్గాభివృద్ధికి మాటిచ్చారని, ఇక్కడే ముగ్గురు మంత్రులు ఉండటంతో అనుకున్నట్లుగా అభివృద్ధి చేసుకునేందుకు వెసులుబాటు ఉంటుందన్నారు. కొత్తగూడెం కార్పోరేషన్ ఏర్పాటుతో అభివృద్ధి మరింత వేగం పుంజుకోనుందని, ఉద్యోగులకు కూడా హెచ్ఆర్ఎస్ పెరుగుతుందని, అదే విధంగా టాక్సు పెరుగుతాయని ప్రజలు భయపడుతున్నారని, ఒక్క రూపాయి కూడా టాక్స్ పెరిగే ప్రసక్తే లేదన్నారు. ఎలాంటి అవకతవకలకు తావులేకుండా ప్రజలకు మేలు చేసేందుకు కలిసిమెలిసి పనిచేద్దామని అనడంతో ఇప్పుడే కాదు రాబోయే రోజుల్లో సైతం కలిసిమిలిసే ఉంటాం అని మంత్రి ప్రక్క నుండి అనండంతో సభా ప్రాంగణంలో నవ్వులు పూశాయి. కొత్తగూడెం నియోజకవర్గంలో కొన్ని సమస్యలున్నాయని, వాటిని మంత్రి పరిష్కరించాలని ఎంఎల్ఎ కోరారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో చొరవచూపాలని, బిపిఎల్ కోటా క్రింది సాధారణ ధరలకు వారికి స్థలాలు కేటాయిస్తే మేలన్నారు. ఒకే ఇంట్లో రెండుమూడు కుటుంబాలవారు ఉంటున్నారని, స్లాబ్ ఉన్న ఇళ్లకు మరో ఇంటిని ఇచ్చే అవకాశం లేదనే నిబంధన ఉందని, కానీ కొడుకులకు వివాహం అయితే ఈ నిబంధనల వల్ల ఇబ్బంది ఉందని, దీనిని పరిగణలోనికి తీసుకుని వివాహమైన కుమారులుంటే వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరీచేయాలన్నారు. ఇది సంగరేణి ఏరియా అని, సింగరేణి భూముల్లో చాలా కాలంగా పేదలు నివాసలు ఏర్పాటు చేసుకుని ఉన్నారని, కొందరు స్థలాలు ఆపుకున్నారని, అలాంటి వారు ఇల్లు నిర్మించుకోవాలంటే క్రమబద్ధీకరణ కావాలని అంటున్నారని, అలాంటివారు కూడా ఇందిరమ్మ ఇళ్లను కట్టుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పాల్వంచంలో జీవెం 76 వలన ప్రతీ సారి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, ఇది ఇబ్బందిగా మారిందన్నారు. ఎన్నికల వచ్చినప్పుడు దానిని మ్యూట్ లో పెడుతున్నారని, ఎన్నికల తర్వాత అన్మ్యూట్ చేస్తున్నారని చెప్పారు. దీనిపై ప్రత్యేక చర్యలు తీసుకుని సమస్యకు పరిష్కారం చూపాలని మంత్రి పొంగులేటిని కోరారు. దీంతో స్పందించిన మంత్రి సమస్యల పరిష్కరానికి కృషి చేయనున్నట్లు వేదికపై నుండే హామీ ఇచ్చారు. సభా సమావేశం ప్రారంభానికి ముందు ఎంఎల్ఎ హాజరైన ప్రజల మధ్యలో కలియ తిరుగుతూ అందరినీ అప్యాయంగా పలుకరించి కరచాలనం చేశారు. ముందుగా ఎంపి రామసహాయం రఘురామిరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో అర్హులందరికీ మేలు చేకూరుతుందని, ఎవ్వరూ ఎలాంటి నిరాశకు గురికావాల్సిన పనిలేదన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ పథకాలన్నీ విడతల వారిగా అందుతాయని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, టిపిసిసి సభ్యులు నాగసీతారాములు, కోనేరు చిన్న, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, లక్ష్మీ దేవిపల్లి మండల కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ హనుమంతరావు, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్క ఆక్రమణలకు అడ్డేలేదా?

మొదటి పేజీ తరువాయి

అని చెబుతూ తాను మాత్రం ఏ పట్టా లేకుండా సుమారు రెండు ఎకరాల భూమిని తనకు, తన బంధువులకు అని చెప్పుకుంటూ ఆక్రమించిందని సమాచారం.ఎంతో ఘన చరిత్ర కలిగిన ఒక పోరాటాల పార్టీలో మండల కమిటీ సభ్యురాలుగా ఉండటమే ఆమెకు కబ్జాల విషయంలో కలిసి వచ్చిందని....చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకున్నట్లుగా పార్టీ పేరు చెప్పి ఇష్టారీతిన కబ్జాలు చేస్తున్నట్లుగా విమర్శలు వినిపిస్తున్నాయి.పేద ప్రజలోసం పోరాడుతున్నానని చెప్పుకునే అక్క వారికి దక్కాల్సిన భూముల్లో కూడా వాటా కలిసిందని వినికిడి. పోనీలే అక్కకు, అక్క బంధువులకు ఇల్లు లేదేమో ఇంటి స్థలం కోసం ప్రభుత్వ భూమిని ఆక్రమించారేమో అనుకుంటే అది మన పొరపాటేనని వారందరికీ సొంత స్థలంలో పక్కా ఇళ్లు ఉన్నాయని, సొంత స్థలాలు ఉన్నవారే ప్రభుత్వ భూములను ఆక్రమిస్తుంటే ఒక్క సెంటు కూడా సొంత స్థలం లేని వారి సంగతేమిటని మండల ప్రజలు మండిపడుతున్నారు. అమాయక ప్రజలను ఇళ్ల స్థలాలు ఇప్పిస్తానంటూ తన చుట్టూ తిప్పుకునే అక్క వారికి ఏమోగానీ తాను మాత్రం పలుచోట్ల ప్రభుత్వ భూమి కబ్జా చేసిందని గతంలో ఒక ప్రభుత్వ భూమిని చర్లకు చెందిన ఒక విలేఖరికి విక్రయించగా గిరిజన సంఘాల నాయకులు కోర్టును ఆశ్రయించారని సమాచారం.కేవలం పేదవారిని టార్గెట్ గా చేసుకొని వారి కోసమే భూములు అంటూ అమాయకులను అడ్డం పెట్టుకొని మొత్తం మీద అన్నిచోట్లా కలిపి రెండు ఎకరాల వరకు ప్రభుత్వ భూములు ఆక్రమించినట్లుగా తెలుస్తుంది.విలేకరులు కానీ, మిగతా రాజకీయ పార్టీల నాయకులు కానీ అక్క కబ్జా చేసిన భూముల వైపు కన్నెత్తి చూస్తే వారి ఇండ్ల పైకి రాత్రి వేళల్లో అమాయక ప్రజలను ఉసిగొల్పి తాను వెనుక ఉండి వారిని ముందు ఉంచి దాడులు చేపిస్తుందని గత వారంలో జరిగిన పరిణామాల బట్టి తెలుస్తుంది.తన స్వలాభం కోసం అమాయకులను రెచ్చగొట్టి వారిని కేసుల్లో ఇరికిస్తున్న సదరు పెద్దక్క తన తీరును మార్చుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. “పట్టాలు ఉన్నవారు సరే..... పట్టాలు లేని “అక్క”కి భూమి ఎలా వచ్చింది” రేపటి సూర్య దినపత్రికలో చదవండి.

## నేడు ప్రజా వాణి

**కొత్తగూడెం సూర్య (మేజర్ న్యూస్) -** నేడు కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.



# పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, బిల్లులు వెంటనే విడుదల చేయాలి

**విద్యాశాఖ మంత్రిని నియమించాలి....**

**ఎస్ఎఫ్ఐ భద్రాద్రి జిల్లా కమిటీ ఆధ్వర్యంలోభద్రాచలం వెంకట్రావుకు మెమోరడం అందజేత...**



**భద్రాచలం సూర్య( మేజర్ న్యూస్)-** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్, బెస్ట్ అవైలబుల్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని స్థానిక భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం . వెంకట్ రావు కు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల రవీందర్ ఆధ్వర్యంలో మెమోరం అందజేశారు.ఈ నేపథ్యంలో స్థానిక శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు సానుకూలంగా స్పందిస్తూ తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని విద్యార్థులకు అన్యాయం జరగకుండా చూస్తానని అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో యస్. భూపేందర్, జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల రవీందర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో గత ఆరు సంవత్సరాల నుండి 8,158 కోట్ల రూపాయల పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ , స్కాలర్షిప్స్ విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల దగ్గర నుండి కాలేజ్ యాజమాన్యాలు బలవంతంగా ఫీజులు కట్టాలని విద్యార్థులను వారి తల్లిదండ్రులను వేధిస్తూ పెండింగ్ ఫీజులను బలవంతపు వసూలు చేస్తున్నారని అయినా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని విద్యార్థుల సమస్యలను గాలికి వదిలేసిందని రాష్ట్ర ప్రభుత్వానికి విద్యారంగం మీద ఏమాత్రం ప్రేమ లేదని వారు అన్నారు. రాష్ట్రంలో 13 లక్షల మంది బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు పై చదువులకు వెళ్లాలంటే సర్టిఫికెట్ల కోసం కాలేజ్ చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని కొన్ని కళాశాలలో ముక్కు పిండి వసూలు చేస్తున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఫీజు బకాయిలు విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రినీ నియమించ కపోవడం సిగ్గుచేటని అలాగే విద్యారంగంలో అనేక సమస్యలతో సతమతమవుతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విద్యారంగా సమస్యలు పరిష్కారం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రవీందర్,చందు వర్ధన్, దేవ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రవేట్ విద్యాసంస్థల దోపిడీ అరికట్టాలి

**విచ్చలవిడిగా స్కూల్ యూనిఫాం,టై ,బెల్టు అమ్మకాలు...**

**విద్యార్థుల తల్లిదండ్రుల నుండి పీడించి ఫీజుల వసూళ్లు చేస్తున్న విద్యాసంస్థల యజమాన్యాలు...**

**విద్యాహక్కు చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న విద్యాసంస్థల యాజమాన్యాలు....**

**ఫీజులు నియంత్రణ చట్టాన్ని ఉల్లంఘిస్తున్న విద్యా సంస్థల పర్మిషన్లను వెంటనే రద్దు చేయాలి.**

**పిడి యుఎస్ భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు దండుగుల రామ్ చరణ్....**



**భద్రాచలం, సూర్య(మేజర్ న్యూస్) –** ప్రైవేటు విద్యాసంస్థల దోపిడీ వెంటనే అరికట్టాలని పిడిఎస్ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు దండు గల రామ్ చరణ్ అన్నారు. భద్రాచలం పట్టణంలో గల డీవీకే భవనంలో పీడీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆ సంఘం భద్రాచలం డివిజన్ అధ్యక్షులు దుండగుల రామ్ చరణ్ పాల్గొని మాట్లాడారు.ఏజెన్సీ భద్రాచలం ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు విచ్చలవిడిగా టై, బెల్టులు, యూనిఫామ్ అమ్మకాల జోరుగా జరుపుతున్నారని, విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు ముక్కు పిండి వసూలు చేస్తూ పేద విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారని విద్యను వ్యాపారం చేస్తున్నారని,విద్య హక్కు చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ పేద విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేసి ఇబ్బందులకు గురి చేస్తున్న సంస్థల పర్మిషన్లు వెంటనే రద్దు చేయాలని ఆయన ప్రభుత్వం డిమాండ్ చేశారు. కార్పోరేట్,ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టి, అనుమతి లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విద్యాసంస్థల లో మౌలిక వసతులు కల్పించాలని ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యా ప్రమాణాలు పాటించకుండా సంపాదనే లక్ష్యంగా విద్యా వ్యాపారానికి పాల్పడుతూ పేద వర్గాల వద్ద అధిక మొత్తంలో డొనేషన్ల పేరుతో ఫీజులను గుంజుతూ పేదల రక్తాన్ని జలగల్లా పీల్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని ఏ ఒక్క ప్రైవేట్ విద్యాసంస్థపై అధికారులు చర్యలు తీసుకునే సాహసం చేయలేకపోతున్నారని దీని అంతర్యం ఏమిటో విద్యాశాఖ అధికారులే చెప్పాలని డిమాండ్ చేశారు. ఆకాశాన్ని తాకే ఎత్తయిన భవనాలలో తరగతులు నిర్వహించడం, సురక్షిత మంచినీటి సౌకర్యం కల్పించకపోవడం, గ్రౌండ్ సౌకర్యం లేకపోవడం, ఫైర్ సేఫ్టీ లేకపోవడం, ప్రీ ప్రైమరీ కి పర్మిషన్ తీసుకొని హై స్కూల్స్ నడిపిస్తున్న వైనం,తరగతి గదులలో కనీసం వెలుతురు,గాలి లేకుండా చీకటి గదులలో తరగతులను కొనసాగించడం, అర్హతలు లేని ఉపాధ్యాయులను తక్కువ జీతభత్యాలకు నియమించుకోవడం లాంటి అసౌకర్యాలను విద్యార్థులకు కల్పించి లక్షల రూపాయలు డిమాండ్ చేసినా విద్యాశాఖ అధికారులు నోరు మెదపకుండా గప్ చుప్ సంబర బుద్ధి లాగ వ్యవహరించడం బాధాకరమని వారు అన్నారు.ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నియమ, నిబంధన లను ఉల్లంఘిస్తు అనుమతులు లేకుండా కార్పొరేట్ పాఠశాలలు పుట్టగొడుగుల అనేక బ్రాంచీల పేరిట పుట్టుకొస్తున్నాయని అన్నారు. ఈ– అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, టై, షూ పాఠశాలలోనే అమ్ముతూ మరో విధంగా దోపిడి చేస్తున్నారని మండిపడ్డారు. కమిషన్లకు కక్కుర్తి పడిన అధికారుల నిర్లక్ష్యం వైఖరి మూలంగా ప్రభుత్వ బడులు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు మేల్కొని విద్యాహక్కు చట్టం ప్రకారం నడుచుకోని ప్రైవేటు విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకొని తమ నిజాయితీని నిరూపించుకోవాలని వారు తెలిపారు. జిల్లా కలెక్టర్లు సైతం స్పందించి ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులు, సౌకర్యాలను పర్యవేక్షించి ప్రభుత్వానిబంధనలు పాటించని వారిపై చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

# ట్రిపుల్ ఐటీలో సీటు సంపాదించిన గిరిజన ఆణిముత్యం శ్రీ హరిణి పవార్



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** ప్రభుత్వ పాఠశాలలో చదివి పదవ తరగతిలో 546 మార్కులు సాధించిన వి. శ్రీ హరిణి పవార్ కి రాష్ట్రంలో శనివారం రోజు విడుదల చేసిన ట్రిపుల్ ఐటీ ఫలితాలలో సీటు సాధించారు. గిరిజన బంజారా ఆణిముత్యం వి.శ్రీ హరిణి పవార్ తల్లిదండ్రులు వాంకుడోత్ పార్వతీ–హథీరామ్ నాయక్, బొమ్మలపల్లి గ్రామం, టేకులపల్లి మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాసులు తల్లితండ్రులు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా టేకులపల్లి మండలంలోనే పనిచేస్తూనారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చదివించి అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రైవేటు పాఠశాల వద్దు..ప్రభుత్వ పాఠశాల ముద్దు..అని అనిపించేలా ఆదర్శంగా నిలిచింది.

# ఇల్లందు నుండి యాదగిరిగుట్టకు బస్సు సర్వీస్

**ఆర్టీసీ ఖమ్మం రీజనల్ మేనేజర్ సరీరాం**



**ఇల్లందు,సూర్య (మేజర్ న్యూస్) –** రోడ్డు రవాణా సంస్థ ఖమ్మం రీజినల్ మేనేజర్ సరి రామ్ ఆదేశాల మేరకు ఇల్లందు నుండి యాదగిరి గుట్ట పుణ్యక్షేత్రానికి బస్సు సర్వీసును నడపనున్నట్లు డిపో అధికారులు తెలిపారు. నరసింహస్వామి దర్శన భాగ్యము చేతనే సకల పాపములను హరించే పరమ పవిత్రమైన యాదగిరి గుట్ట లక్ష్మీనరసింహ స్వామి అని, స్వర్ణగిరి వేంకటేశ్వర స్వామి వారి క్షేత్రమునకు ఈనెల 13న ఆదివారం ఉదయం ఐదు గంటలకు ఇల్లందు డిపో నుండి డీలక్స్ బస్సు బయలుదేరుతుందని వారు తెలిపారు. మహబూబాద్, తొర్రూరు, జనగాం మీదుగా యాదగిరి గుట్ట చేరుకుంటుందని, అక్కడనుండి స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకుని తిరిగి రాత్రి 10 గంటలకు ఇల్లందు చేరుకుంటుందని తెలిపారు . పెద్దలకు చార్జి.. రూ. 840,పిల్లలకు చార్జి రూ.440 ఉంటుందని,ఆన్లైన్ రిజర్వేషన్ కొరకు టీజీఎస్ఆర్ టిసి బస్ ఇన్ సర్వీస్ నెంబర్ 84444 ను ఉపయోగించుకోవాలని తెలిపారు. కావున భక్తులందరూ ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని, మరిన్ని వివరాలకు 9136446666, 919866159829,93467 28893 నెంబర్లను సంప్రదించాలని వారు కోరారు.

# కార్మిక శాఖ విడుదల చేసిన జీవో 282పై వివరణ ఇవ్వాలి : టియుసిఐ డిమాండ్





**ఇల్లందు, సూర్య (మేజర్న్యూస్) –** ఈనెల 5వ తేదీన రాష్ట్ర ప్రభుత్వ కార్మిక శాఖ షాప్స్ అండ్ ఎస్టా బ్లిష్మెంట్ చట్టంలో సవరణ పేరుతో విడుదల చేసిన జీవో నెంబర్ 282 పై వివరణ ఇవ్వాలని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ మధుసూదన్ రెడ్డి, యాకూబ్ షావలి డిమాండ్ చేశారు. వాణిజ్య సంస్థల్లో పనిచేసే ఉద్యోగుల కార్మికులతో 10 గంటలు పని చేయించు కోవచ్చని, ఈ జీవో అస్పష్టతలపై కార్మిక శాఖ మరింత వివరణను ఇవ్వాలని వారు కోరారు. అస్పష్టమైన జీవో వల్ల వాణిజ్య సంస్థలు లాభం పొందుతాయి కానీ అందులో పని చేసే కార్మికులకు ప్రయోజనం లేదనీ, పైగా మరింత శ్రమదోపిడికి గురవుతారని వారు పేర్కొన్నారు.పని గంటల పెంపు కార్మికులు ఒత్తిడికి గురిఅవుతారానిదీనివల్ల మానసిక శారీరక సమస్యలు వస్తాయి కానీ ఈ కాలంలో పని గంటల పెంపు కార్మిక వర్గానికి మరింత ప్రమాదకరంగా మారుతుందనీ అన్నారు. కాబట్టి కార్మిక శాఖ జీవోను పక్కకు పెట్టి కార్మిక సంఘాలతో చర్చ జరపాలని డిమాండ్ చేసారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మంత్రి పొంగులేటి



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** టేకులపల్లి మండలం సులానగర్ గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందిన మాజీ వైస్ ఎంపీపీ ఉండేటిప్రసాద్, సులానగర్ మాజీ సర్పంచ్ అజ్మీరా బుజ్జి – శివ కుమారుడు అజ్మీరా అశోక్ ల కుటుంబాలను ఆదివారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యలు పరామర్శించారు. మృతి చెందిన వారి నివాసానికి వెళ్లి వారి చిత్రపటాలకు నివాళులు అర్పించి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్, మండల అధ్యక్షులు భుక్యా దేవనాయక్, నాయకులు ఈది గణేష్, మోకాళ్ళ పోశాలు, మధురెడ్డి, బోడ మంగీలాల్, ముచ్చా సుధాకర్, భద్రు నాయక్, చెన్నయ్య, లక్కినేని శ్యామ్, బొడ్డు అశోక్, గురవయ్య, కుమార్, మాజీ ఎంపీటీసీ శంకర్, ఊళ్ళోజి ఉదయ్, సర్దార్, నరసయ్య, బానోత్ రవి, మూడ్ సంజయ్, సరిరాం, అఫ్రోజ్, హనుమంతు, ఊకె నరేందర్, సత్యం, లకావత్ శ్రీను, కోటి,విజయ్, జానకిరాములు, శివాజీ, సుధీప్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# ప్రజా కవులు ప్రజా చైతన్యం వైపు నడిపించగలరు

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

### ప్రజా సంఘాల వేదిక ఆధ్వర్యంలో సన్మాన మహోత్సవం







**కొత్తగూడెం ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్) –** సామాజిక సమస్యలపై తన కవిత్వం ద్వారా చైతన్యం రగిలించే ప్రజాకవులు సమాజానికి పెద్ద ఆస్థిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అభివర్ణించారు. ఆదివారం స్థానిక కొత్తగూడెం క్లబ్ లో ప్రజా సంఘాల వేదిక ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వ అవార్డు గ్రహీత,ప్రముఖ ప్రజా,ప్రకృతి కవి జయరాజ్ సన్మాన కార్యక్రమం అత్యంత వైభవంగా, ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ హాజరై మాట్లాడారు. సమాజాన్ని చైతన్యం వైపు నడిపించేందుకు కవులు,రచయితలు ఎంతో మానసిక సంఘర్షణలను ఎదుర్కొంటారని పేర్కొన్నారు.. అటువంటి వారిని గుర్తించి సత్కరించడం శుభపరిణామం అన్నారు .ఇంత మంచి కార్యక్రమంలో తాను భాగస్వామి కావడం ఆనందంగా ఉందన్నారు. సన్మానితులుగా గుర్తింపు పొందిన ప్రతీ ఒక్కరూ ఈ ప్రాంత ప్రజలు గర్వపడే విధమైన సేవలు చేస్తున్నారని ప్రశంసించారు. ప్రజాకవి జయరాజ్ తో పాటు వివిధ రంగాలలో విశేష సేవలందించిన మరో 14 మందిని సన్మానితులుగా ఎంపిక చేయడం పట్ల నిర్వాహకులను అభినందించారు. అనంతరం ప్రజా సంఘాల వేదిక కన్వీనర్ జే.బీ.శౌరీ మాట్లాడుతూ జయరాజ్ కేవలం కవి మాత్రమే కాకుండా సామాజిక ఉద్యమాల యోధులన్నారు. ఆయన రాతల్లో ప్రతిఫలించే ప్రకృతి ప్రేమ, అంబేద్కర్ భావజాలం,మహాత్మా జ్యోతిబా పూలే సిద్ధాంతాలు ఈ తరానికి మార్గదర్శకంగా నిలుస్తాయని వివరించారు. సత్కారం పొందిన వారు సామాజిక న్యాయం,సామాజిక సమానత్వం కోసం తమ జీవితాన్ని అంకితం చేసి,ప్రజల్లో చైతన్యం కలిగించడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమం ఏర్పాటు చేసిన అంబేద్కర్ వాదులు, సామాజిక ఉద్యమకారులు, ప్రకృతి ప్రేమికులను అభినందించారు. అనంతరం సత్కారం పొందిన సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ ఈ గుర్తింపు తమపై మరింత బాధ్యతను పెంచిందని,సమాజంలో హక్కుల పరిరక్షణ,సామాజిక చైతన్యం కోసం నిరంతరం కృషి చేస్తామని భావోద్వేగంతో ప్రకటించారు. ప్రజాకవి జయరాజ్ మాట్లాడుతూ తనకు లభించిన ఈ సన్మానాన్ని సమాజానికి అంకితం చేస్తూ సన్మానించిన ప్రజా సంఘాల వేదికకు,ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతీ ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతలు తాళ్లూరి వెంకటేశ్వరరావు, కోచ్ మాస్టర్ షమీ ఉద్దీన్, ఎస్.కె.బాసిత్, కాల్వ దేవదాస్, మొక్కల వెంకటయ్య, వేల్పుల భాస్కర్, ప్రకృతి వైద్యులు సుగుణారావు, కో–చైర్మన్ కూసపాటి శ్రీను, బిక్కసాని నాగేశ్వరరావు, యెర్రా కామేష్, మారపాక రమేష్ కుమార్, శనగ.వెంకటేశ్వర్లు, కోచర్ల కమలరాణి, చదలవాడ సురేష్ తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# రోజుకు 10 గంటల పని ఉత్తర్వులను రద్దు చేయాలి

### మైనారిటీ జిల్లా అధ్యక్షుడు ఎండీ. యాకుబ్ పాషా



**కొత్తగూడెంఅర్బన్, సూర్య (మేజర్ న్యూస్)–** కార్మిక శాఖ పర్యవేక్షణలో ఉండే సంస్థల్లో పని చేసే కార్మికుల పని గంటలను 8 నుంచి 10 గంటలకు పెంచే విధంగా జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎండీ. యాకూబ్ పాషా ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రమ శక్తితోటి కార్పొరేట్లకు అధిక లాభాలను కట్టబెట్టాలనే ఉద్దేశంతో ఒకపక్క మోడీ సర్కార్ 4 లేబర్ కోడ్లను తెస్తున్న నేపథ్యంలో దీన్ని వ్యతిరేకిస్తూ ఈనెల 9 న యావత్ కార్మిక లోకం సమ్మెకు సిద్ధమవుతుంటే, మరో పక్క రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మోడీ అడుగుజాడల్లో నడుస్తూ శనివారం కార్మిక శాఖ తీసుకొచ్చిన జీవోతో 10 గంటలు పెంచడం దారుణమన్నారు. కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేకత విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 9వ తేదీన జరిగే సమ్మెలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘం అయిన ఐఎన్ టీయూసీ సైతం పాల్గొంటుంటే, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం దీనికి భిన్నంగా వ్యవహరించి 10 గంటలు పెంచడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. కార్మికుల కు అండగా ఉండాలంటే రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 282 ను తక్షణమే రద్దు చేయాలని పేర్కొన్నారు. కార్యదర్శి రెడ్డెం నవీన్ కుమార్, ధనలక్ష్మి, రమాదేవి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

### సిఐటియు టౌన్ కన్వీనర్ బండారు శరత్ బాబు



**భద్రాచలం, సూర్య(మేజర్న్యూస్)–** కేంద్రంలో మోడీ ప్రభుత్వం తీసుకు వస్తున్న నాలుగు లేబర్ కోడలను వెంటనే రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఉద్యోగ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తూ ఉద్యోగ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు కోరారు. ఆదివారం సిఐటియు పట్టణ కమిటీ సమావేశం వై.వి, రామారావు అధ్యక్షత నిర్వహించిన సమావేశంలో బండారు శరత్ మాట్లాడారు. పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానానికి బదులు 10 గంటల పని విధానం ఇప్పటికే ఆంధ్రప్రదేశ్లో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తీసుకు వచ్చిందని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అమలు చేయాలని ప్రయత్నం చేస్తుందని ఇటువంటి కార్మిక ఉద్యోగ వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని ఆయన ఆయన ప్రభుత్వం డిమాండ్ చేశారు. జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మె కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని అన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం.బి నర్సారెడ్డి మాట్లాడుతూ, ఇప్పటికే జూలై 9 దేశవ్యాప్త సమ్మె జయప్రదం కోసం విస్తృతమైనటువంటి కార్యక్రమాలు ప్రచారం జరుగుతోందని ర్యాలీలో ఉద్యోగులు కార్మికులు సంఘటిత, అసంఘటిత కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గడ్డం స్వామి, సిఐటియు నాయకులు పారేల్లి సంతోష్ కుమార్, కొలగాని రమేష్, నకరికంటి నాగరాజు, ఎస్ అజయ్ కుమార్ అప్పారి రాము, గుమ్మడి నాగరాజు, ఎస్ భూపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఉప ప్రధాని డాక్టర్ జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతి వేడుకలు



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–** అనగారిన కులాల హక్కుల కోసం శ్రమించిన మాజీ ఉప ప్రధాని బాబు జగజీవన్ రావ్ 39వ వర్ధంతి వేడుకలను భద్రాచలం అంబేద్కర్ సెంటర్ నందు మాదిగ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ నేపథ్యంలో తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షులు గురజాల వెంకటేశ్వర్లు మాదిగ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్సీ జిల్లా సీనియర్ నాయకులు అలవాల రాజా పెరియార్ ,సత్యనారాయణ మాట్లాడారు.. బాబూ జగ్జీవన్ రామ్ “అణగారిన వర్గాల అభివృద్ధి కోసం అలుపెరుగని కృషి చేసిన మహనీయుడు, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమర యోధుడిగా, సంఘసంస్కర్తగా రాజకీయ నాయకుడిగా దేశానికి ఆయన అందించిన సేవలు ఎనలేని అని వారు కొనియాడారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వం, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని భద్రాచలం ప్రధాన కూడలిలో ఏర్పాటుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత, మాదిగ మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు వలదాసి వెంకటమణ, ఇసంపల్లె ముత్యం, పేరాల వెంకటేశ్వర్లు, పిడియాల నాగ శ్రీను, సినిగిరి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రపతి మహారాజ్ సేవా సంఘం ఔదర్యం








శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో మెగా క్యాంప్ ఏర్పాటు

### ప్రారంభించిన జిల్లా జడ్జి వసంత్ పాటిల్

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) :** నిరుపేదల కోసమే ఉచిత మెగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఛత్రపతి శివాజీ మహారాజ్ సేవా సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాధ్యులు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో హైదరాబాద్ శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కూలీ లైన్ పోషమ్మ టెంపుల్ వద్ద ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్నిజిల్లా జడ్జి వసంత్ పాటిల్ ప్రారంభించగా వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యి కంటి లోపాలను పరీక్షించుకున్నారు.. దాదాపు 378 మంది ప్రజలు %ట్రా% చూపించుకోగా అందులో 52 మంది ప్రజలు కంటి ఆపరేషన్ కు ఎంపిక అయ్యారు.. వారికి ఆపరేషన్ నిమిత్తం హైదరాబాదులోని శంకర కంటి హాస్పటల్ కు పంపడం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న ప్రజలు ఛత్రపతి శివాజీ మహారాజ్ సేవా సంఘ నిర్వాహకులను కొనియాడుతూ నిండు మనసుతో ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతు నిరుపేదలకు ఇలాంటి క్యాంపుల ద్వారా ఉచిత వైద్యం అందించడం తమ బాధ్యత అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ సేవ సంఘం రేఖ రాజశేఖర్, పెద్దిరెడ్డి గోపి, గునిగంటి చందర్, నమ్మి జగదీష్, ఏమునూరి శివ,సుంకు కనకరాజు, తెలంగాణ సురేష్, అత్తులూరి అరుణ్, వనమాల సుదర్శన్, నారాయణ సింగ్ ఠాకూర్ , దామర్ల కరుణాకర్, ఈర్ల శ్యామ్, కుసుమ నవీన్, కపిల్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి



**లక్ష్మీదేపల్లి,సూర్య(మేజర్ న్యూస్) –** భారత రాజకీయ చరిత్రలో ప్రముఖుల్లో ఒక్కరైనా డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా లక్ష్మీదేవి పల్లి మండలం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘన నివాళి అర్పించారు. అనంతరం లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ శ్యాం ప్రసాద్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఆయన జ్ఞాపకార్థంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం వచ్చిన అనంతరం అప్పటి ప్రధాని నెహ్రూ కాశ్మీర్ కు ప్రత్యేక హోదా ఇవ్వడాన్ని శ్యాం ప్రసాద్ ముఖర్జీ తీవ్రంగా వ్యతిరేకించారని గుర్తు చేశారు. స్వయం ప్రతిపత్తికి వ్యతిరేకంగా పాదయాత్ర నిర్వహించిన సమయంలో ఆయనను అరెస్టు చేసి జైల్లో తుది శ్వాస విడిచేలా చేశారని దివ్యబట్టారు. ఇది కాంగ్రెస్ పార్టీ కుట్రని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రెడ్డెం నవీన్ కుమార్, ధనలక్ష్మి, రమాదేవి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా డెయిరీ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా పూర్తిచేయాలి

**-లబ్ధిదారులకు ప్రతి ఒక్కరికి రెండు గేదెలు కొనుగోలుకు కమిటీ ఏర్పాటు చేసుకోవాలి**

**-ఇందిరా డెయిరీ ఏర్పాటు పై జిల్లా అధికారులతో సమీక్ష చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

మధిర నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టు గా చేపట్టిన ఇందిరా మహిళా డెయిరీకి సంబంధించికార్యాచరణను వేగవంతం చేయాలని, అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.ఆదివారం మధిర క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి, డీఆర్డీవో, వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ, సంక్షేమ శాఖ అధికారులతో ఇందిరా డెయిరీ ఏర్పాటు పై సమీక్ష నిర్వహించారు. ఇందిరా మహిళా డెయిరీకి క్షేత్రస్థాయిలో జరుగుతున్న పురోగతి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ ఇందిరా డెయిరీ పథకంలో నిర్దేశించిన లక్ష్యం మేరకు పశువుల యూనిట్ గ్రౌండింగ్ కు కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. ప్రతి లబ్ధిదారునికి రెండు గేదెలు అందజేయాలని, రెండు గెదెలతో పాటు నాలుగు పాడి పశువులకు సరిపడ షెడ్ నిర్మాణం చేపట్టాలని తెలిపారు. ఇందిరా డెయిరీ లబ్ధిదారుల ఎంపికలో అసలు గేదెలు లేనివారికి ఈ పథకంలో మొదటి ప్రాధాన్యత కల్పించాలని ఆయన అధికారులకు సూచించారు. రానున్న 20రోజుల లోపు నియోజకవర్గ వ్యాప్తంగా పూర్తి స్థాయిలో ఇందిరా డెయిరీ పథకం ప్రారంభం కావాలని ఆదేశించారు. 15రోజుల లోపు పూర్తి స్థాయిలో



లబ్ధిదారులను ఎంపిక ప్రక్రియను చేయాలన్నారు.పాడి పశువుల కొనుగోలు బృందంలో తప్పనిసరిగా ఒక విజిలెన్స్ అధికారి ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గెదెలు కొనుగొలు కమిటీ పాదర్శకంగా పనిచేయాలని, ఏలాంటి అవకతవకలు జరిగిన ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.పథకం పకడ్బందీగా చేపట్టి యుద్ధప్రాతిపదికన పనులు వేగవంతం చేస్తూ ముందుకు వెళ్లాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష లో డిఆర్డీవో సన్యాసయ్య, ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పురేందర్, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, మధిర వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు విజయచంద్ర, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ స్వగృహ ప్లాట్స్ టీఎన్జీవోస్కు కేటాయించాలి

**సూర్య ప్రతినిధి ఖమ్మం**

ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో జిల్లా కార్యవర్గ సమావేశం టిఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన ఆదివారం జరిగింది .టిఎన్జీవోస్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లో దాదాపు 3500 పైగా సభ్యులు ఉన్నారని సగం మందికే ప్లాట్స్ వచ్చాయని రాజీవ్ స్వగృహ ప్లాట్స్ నాలుగు బ్లాక్ లు టీఎన్జీవోస్ హౌస్ బిల్డింగ్ సొసైటీ సభ్యులకు కేటాయించాలని సమావేశం తీర్మానించింది.మధ్య తరగతి ఉద్యోగస్తులు టీఎన్జీవోస్లో అధిక సంఖ్యలో ఉన్నారు కాబట్టి వారికి ప్రాధాన్యత ఇవ్వాల్సారు. ప్రభుత్వం టీజేఏసీ నాయకత్వానికి హామీ ఇచ్చిన విధంగా పెండింగ్ బిల్స్ వెంటనే మంజూరు చేయాలని, 57 డిమాండ్లు అమలు చేయడంలో తమ చిత్తశుద్ధిని చాటాలని పిఆర్సి అమలుకు వెంటనే చర్యలు తీసుకోవాలని సమావేశం తీర్మానించింది.ప్రభుత్వం ఇదే సాచివేత ధోరణితో వ్యవహరిస్తే వాయిదా వేసిన ఉద్యమ కార్యాచరణను తిరిగి పునః ప్రారంభిస్తామని టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు అన్నారు.ఇటీవల టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ రాష్ట్ర కమిటీ లో ఖమ్మం జిల్లా నాయకులు గంగవరపు బాలకృష్ణ ,జైపాల్ విజయ్ కుమార్ లకు అవకాశం కల్పించినందుకు రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలియ జేసినారు.రాష్ట్ర కమిటీ లో బాధ్యతలు స్వీకరించిన వారిని,ఉద్యోగ పదోన్నతి పొందిన పబ్లిసిటీ సెక్రటరీ ఎర్రమల్ల శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు దాసరి నాగరాజు లను సత్కరించి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గంగవరపు బాలకృష్ణ, జెడ్.ఎస్. జైపాల్ విజయ్ కుమార్,అసోసియేట్ అధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్, కోశాధికారి వల్లపు వెంకన్న, ఉపాధ్యక్షులు ఎర్రా రమేష్, బానోత్ శ్రీధర్ సింగ్,



సగ్గుర్తి ప్రకాష్ రావు ,బదావత్ కరణ్ సింగ్, ఎస్.లలిత కుమారి, సహాయ కార్యదర్శులు తాళ్లూరి శ్రీకాంత్, భూసా చంద్రశేఖర్, యాకూబ్ పాషా, ఏలూరి హరికృష్ణ, శీలం రాధికా రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దినేని రాధాకృష్ణ ఆఫీస్ సెక్రటరీ టి.రవీంద్రబాబు, స్పోర్ట్స్ సెక్రటరీ సాయి కృష్ణ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి,అస్లాం ఎన్.విజయఇ. రవిచంద్ర, %ూ౧%. రహీమ్ ఖాన్,వాసాల శ్రీను, బి.నాగలక్ష్మి, మహిళా విభాగం చైర్ పర్సన్ జి.మృదుల, కన్వీనర్ బి.వి. సుబ్బమ్మ ఖమ్మం నగర అధ్యక్ష ,కార్యదర్శులు బెజ్జంకి ప్రభాకరా చారి, ఆంజనేయులు, వైరా యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు ప్రవీణ్, అనంతరాములు, కల్లూరు అధ్యక్ష కార్యదర్శులు విజయ్, పెద్ద పుల్లయ్య, సత్తుపల్లి అధ్యక్ష కార్యదర్శులు కృష్ణ, చైతన్య రఘునాథపాలెం అధ్యక్ష, కార్యదర్శులు వీరన్న, శ్రీనివాసరావు మధిర అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస రావు, రజనీకాంత్ , రూరల్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు సైదులు, లింగమూర్తి నేలకొండపల్లి అధ్యక్ష కార్యదర్శులు అవినాష్, రవి కుమార్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం అధ్యక్ష ,కార్యదర్శులు కోట రుక్మారావు, నెల్లూరి నాగేశ్వరరావు , యూనిట్ కార్యవర్గ సభ్యులు శ్రావణి,శంకర్ ,రవి, ఫాజిల్, వి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కరిగిరి శ్రీరంగనాథ క్షేత్రంలో అంగరంగ వైభవంగా తొలి ఏకాదశి (శయనఏకాదశి) వేడుకలు

**ఖమ్మం సూర్య కల్చరల్ మేజర్ న్యూస్**

ఖమ్మం నగరంలో రంగనాయకులగుట్టపై కొలువై ఉన్న కరిగిరి శ్రీరంగనాథ క్షేత్రంలో తొలిఏకాదశి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు . తొలుత శ్రీ భూనీళాగోదాసమేత లక్ష్మీరంగనాథ స్వామి వారికి ప్రత్యేక అభిషేకమును ఆలయ అర్చకులు , బూరుగడ్డ వెంకటకృష్ణమాచార్యులు , వెంకట రంగనాథ్ , ఆచార్య సందీప్ లు వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు . తొలి ఏకాదశిని శయన ఏకాదశి అని కూడా అంటారు . మన ఖమ్మం జిల్లాలో శయనమూర్తిగా వెలసిన ఏకైక క్షేత్రం కరిగిరి శ్రీరంగనాథ క్షేత్రం కావడంతో భక్తులు స్వామివారి దర్శనానికి పోటెత్తారు . అనంతరం సుదర్శనహోమం , మహా పూర్ణాహుతి కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగినది .





శ్రీరంగనాథ భక్త బృందం సభ్యులు మహిళా భక్తులు 11 సార్లు విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం చేశారు . ఈ కార్యక్రమంలో జూలకంటి సతీష్ కుమార్ , స్థానిక కార్పొరేటర్ రుద్రగాని శ్రీదేవి ఉపేందర్ , జంగం రమేష్ దంపతులు , గన్నవరపు శ్రీనివాసరావు , కందిబండ నరసింహారావు , ఈదే శ్రీనివాస్ , వంగవీటి అశోక్ , గరిణే రవికుమార్, బొల్లం యాకయ్య , స్థానిక భక్తులు , పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# ఆర్టీసీలో జూలై 9న జాతీయ సమ్మెను జయప్రదం చేద్దాం

**-కార్మిక వర్గానికి నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాల్సిందే, -భారత కార్మికవర్గ ఐక్యపోరాటాల స్రవంతిలో భాగస్వామ్యులం అవుదాం,-ఆర్టీసీ ఖమ్మం రీజియన్ జేఏసీ నేతలు బత్తినేని హనుమంతరావు,పిల్లి రమేష్,పిట్టల సుధాకర్ ల పిలుపు**

ఖమ్మం సూర్య టౌన్ న్యూస్



భారత కార్మిక వర్గ ఐక్య పోరాటాల స్రవంతిలో ఆర్టీసీ కార్మికులం అందరం భాగస్వా మ్యులం అవుతామని,జూలై 9వ తేదీన జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను ఆర్టీసీలో జయప్రదం చేద్దామని,కార్మిక హక్కులను, ఆర్టీసీలను పరిరక్షించుకుందామని ఆర్టీసీ ఖమ్మం రీజియన్ జాయింట్ యాక్షన్ కమిటీ (జాక్) నాయకులు బత్తినేని హనుమంతరావు,పిల్లి రమేష్,పిట్టల సుధాకర్ లు పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం ఖమ్మంలోని సిహెచ్.వి.రామయ్య స్మారక భవనం (ఎస్ డబ్ల్యు ఎఫ్ కార్యాలయం)లో గుండు మాధవ రావు,బూదాటి శ్రీనివాసరెడ్డి ల అధ్యక్షతన ఏర్పాటైన ఆర్టీసీ ఖమ్మం రీజియన్ జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఐఎన్టియుసి అనుబంధం) రాష్ట్ర ప్రచార కార్యదర్శి బత్తినేని హనుమంత రావు,ఎంప్లాయిస్ యూనియన్ ఖమ్మం రీజినల్ కార్యదర్శి పిల్లి రమేష్,ఎస్ డబ్ల్యు ఎఫ్ ఖమ్మం రీజియన్ కార్యదర్శి పిట్టల సుధాకర్ లు మాట్లాడారు. భారతదేశంలో కార్మికవర్గం పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులు,సౌకర్యాలను కేంద్ర ప్రభుత్వం చట్టాల మార్పు పేరుతో నాలుగు లేబర్ కోడ్ లుగా రూపొందించి భారత కార్మిక వర్గాన్ని పెట్టుబడిదారులకు పారిశ్రామికవేత్తలకు కట్టుబానిసలుగా చేసే విధానాలను రూపొందిస్తోందని ఆరోపించారు.దేశంలో ఆర్టీసీలను రవాణా రంగాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు.తెలంగాణ ఆర్టీసీలో ఎలక్ట్రికల్ బస్సులను ప్రవేశపెట్టి సంస్థను క్రమంగా ప్రైవేటు ఆపరేటర్లకు అప్ప చెప్పాలని చూస్తున్నారని ఆరోపించారు.ఆర్టీసీలో కార్మికులపై పెంచిన పనిభారాలను తగ్గించాలని,కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలని,ప్రజా రవాణారంగం ఆర్టీసీ ని పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ ఆర్టీసీ కార్మికవర్గం మొత్తం జాతీయ సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆర్టీసీ ఎస్ డబ్ల్యుఎఫ్,ఎంప్లాయిస్ యూనియన్,స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ల నాయకులు పగిళ్లపల్లి నరసింహారావు,బేతంపూడి బుచ్చిబాబు,దేశబోయిన జగన్నాథం,గుగ్గిళ్ళ రోశయ్య,బుగ్గవీట్టి లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న రియంబర్స్ మెంట్ తక్షణమే విడుదల చేయాలి....

**-ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్**



:ఖమ్మం రూరల్ పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్,స్కాలర్షిప్ లను తక్షణమే విడుదల చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఖమ్మం జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్ అన్నారు. పెండింగ్ లో ఉన్న 8158 కోట్ల రూపాయల స్కాలర్షిప్,రియంబర్స్ మెంట్ తక్షణమే విడుదల చేయాలని కోరుతూ ఆదివారం ఖమ్మం రూరల్ మండలంలోని నాయుడుపేట వద్ద రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడారు...రియంబర్స్ మెంట్ వేల కోట్ల రూపాయల పెండింగ్లో ఉండటం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని,వారు చదువులు ముగించుకొని పై తరగతులకు వెళ్లాలంటే సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, స్కాలర్షిప్ డబ్బులు రాలేదని మీరు డబ్బులు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని కాలేజీ యాజమాన్యం విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.మంత్రి పొంగులేటి వెంటనే స్పందించి రియంబర్స్ మెంట్ ను విడుదల చేయాలని కోరారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 18 నెలలు అవుతున్న విద్యార్థుల,నిరుద్యోగుల పట్ల గత ప్రభుత్వం అవలంభించిన పద్ధతుల్లోనే వ్యవహరిస్తున్నాదని విమర్శించారు.ప్రభుత్వం వెంటనే విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు త్రినాథ్,మనోజ్ కుమార్,అకిరా నందన్,ఓంకార్,సాత్విక, నవ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న పార్టీ సిపిఐ

**-జూలై 9 వ తారీకు జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి**

**-పేద కార్మికులు పొట్ట కొట్టి కార్పొరేట్లకు లక్షల కోట్లు కట్టబెడుతున్న మోడీ ప్రభుత్వం**

**-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగ్ నరసింహారావు**

**- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తాటి వెంకటేశ్వర రావు**

**కల్లూరు జులై06(సూర్య న్యూస్):**

దేశంలో, రాష్ట్రంలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న పార్టీ పేదలు దళితులు కార్మికులు కష్టజీవులు బడుగు బలహీన వర్గాల పట్ల వారి సమస్యల పరిష్కారం పట్ల నిరంతరం నెక్కొచ్చుగా పోరాడుతున్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని సిపిఐ పార్టీని ఆదరించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగ్ నరసింహారావు అన్నారు. మహాసభ వేము రాంబాబు అధ్యక్షతన విజ్ఞాన్ స్కూల్లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 సంవత్సరాల కమ్యూనిస్టు పార్టీ అనేక త్యాగాలు అనేక పోరాటాలు నిర్వహించిందని కమ్యూనిస్టు పార్టీ త్యాగాల వెలుగులు దేశానికి సంపూర్ణ స్వతంత్రం కోసం నినదించి పోరాడిందని దేశంలో నరేంద్ర మోడీ అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వియం చేసి పేదల వ్యవసాయ కూలీల పొట్ట కొట్టేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, ఇట్టి ప్రయత్నాన్ని వ్యవసాయ కార్మికులు పేదల అడ్డుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాటి వెంకటేశ్వరరావు అన్నారు. ఉపాధి కూలీల సమస్యలపై అలుపెరగని పోరాటం నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ




కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు రావి శివరామకృష్ణ, మరో కార్యవర్గ సభ్యులు సత్తుపల్లి నియోజకవర్గం సెక్రటరీ దండు ఆదినారాయణ లు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న పార్టీ సిపిఐ అని ప్రజల సమస్యల పరిష్కారానికి కమ్యూనిస్టు పార్టీ ఎల్లప్పుడు ముందుండి పోరాడుతుందని, అందుకు ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ మహాసభలో వేము రాంబాబు, దయాకర్, బాగా సత్యవతి, నెంబర్ రామకృష్ణ, యోబు, పాలకుర్తి వీరయ్య, రాజశేఖర్, యద్దనపూడి పిచ్చయ్య, పొగడ్ల భద్రయ్య, ఖమ్మంపాటి వెంకటలక్ష్మి, కోల మాధవరావు, ఉప్పర్ నాగమణి, బాణావత్ రేణుక, అలివేలు, అప్పలమ్మ పాల్గొన్నారు.

# సమసమాజ స్థాపనే భారత కమ్యూనిస్టు పార్టీ లక్ష్యం

**- సిపిఐ మధిర మండల మహాసభలో రాష్ట్ర సమితి సభ్యులు జమ్మల జితేందర్ రెడ్డి**

**మధిర,సూర్య మేజర్ న్యూస్:**

సమసమాజ స్థాపనే భారత కమ్యూనిస్టు పార్టీ లక్ష్యమని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్మల జితేందర్ రెడ్డిఅన్నారు.ఆదివారం మధిర రిక్రిడేషన్ క్లబ్ లో సిపిఐ మధిర మండల 18వ మహాసభ పెరుమాళ్ళపల్లి ప్రకాష్ రావు అధ్యక్షతన జరిగింది.మహాసభ ప్రారంభానికి ముందు సభా ప్రాంగణంలో నల్లబోతు రత్తమ్మ అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం జరిగిన సభలో జమ్ముల జితేందర్ రెడ్డి మాట్లాడుతూ,దేశంలో రోజురోజుకు ఆర్థిక సమానతలు పెరిగిపోతున్నా యని,కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతున్నారని మండిపడ్డారు.బీజేపీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం చెందిందని విమర్శించారు. ప్రధానంగా కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించడాన్ని తీవ్రంగా ఖండించారు.ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను హతమార్చుతున్నట్లు ఆరోపించారు.దేశవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని, నిత్యవసర సరుకుల ధరలను



ప్రతి ఒక్క సామాన్యుడికి అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో తాగునీరు,విద్య, వైద్యం మరింత మెరుగు పడాలన్నారు.ప్రజా బాగస్వామ్యం లేకుండా విజయాలు సాధించలేమని, ప్రజా సమస్యల కోసం పార్టీ శ్రేణులు నిరంతరం పోరాటాలు నిర్వహించాలని సూచించారు.ఈ మహాసభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మందడపు రాణి, సిపిఐ జిల్లా కార్యదర్శి ఏపూరి రవీందర్ తదితరులు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు చావా మురళీకృష్ణ,ఎంఏ రహీం మడపల్లి లక్ష్మణ్, జల్లా బ్రహ్మం,పరుచూరి రాము సిపిఐ మండల నాయకులు పాల్గొన్నారు.

# పుచ్చకాయల వీరభద్రం కుటుంబంను పరామర్శించిన మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి, ఎమ్మెల్యే కోరం కనకయ్య

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

కామేపల్లి మండలం తాళ్ల గూడెం గ్రామానికి చెందిన టిపిసిసి మెంబర్, కామేపల్లి సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం యాదవ్, పుచ్చకాయల వీరనారాయణ యాదవ్ ల మాతృమూర్తి అచ్చమ్మ గారు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆదివారం నాడు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య



డిసిసిబి డైరెక్టర్లు మేకల మల్లిబాబు యాదవ్, బొర్రా రాజశేఖర్ అచ్చమ్మ గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి కుటుంబమును పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రత్యక్ష దైవమైన జన్మనిచ్చిన తల్లి గారి మరణం ప్రతి బిడ్డకు ఆశనిపాతం లాంటిదని, అమ్మ మనకు పంచిన ప్రేమను గుర్తు చేసుకుంటూ జీవితంలో సాగిపోవాల్సిందిగా పొంగులేటి సూచించారు. తదనంతరం కొత్త లింగాల సెంటర్ లో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విట్ట శ్రీను శాలువా కప్పి బొకే ఇచ్చి సత్కరించి తన అభిమానాన్ని చాటుకున్నాడు. పొంగులేటి రాకడ తెలిసిన అభిమానులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గింజల నర్సిరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, ధనియాకుల హనుమంతరావు జగన్నాథ రెడ్డి, గోపిరెడ్డి, మాలోత్ సరి రాం, రాయల లక్ష్మయ్య, పుచ్చకాయల సత్యనారాయణ, మద్దిని నరసింహారావు, సత్తి వీరబాబు బొడ్డు లక్ష్మీనారాయణ, భూక్య నాగేంద్రబాబు గుగులోత్ రవి, సుశీల, జరుపల లక్ష్మణ్, చింటూ, రామకృష్ణ, సుమన్, మోహన్, , భానోత్ నరసింహ నాయక్, మేకపోతుల మహేష్, తోటకూరి శివయ్య, శీలం పుల్లయ్య,బొడ్డు లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు

# నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు

**-ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**



ఆదివారం నా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ వాస్తవ్యులు బాణాల.సతీష్ , జ్యోతి కుమార్తెలు కార్తీక సాయి, రోషిణి చిన్మయి ల నూతన వస్త్రాలంకరణ కార్యక్రమం సత్యనారాయణపురం టీ సి వి రెడ్డి ఫంక్షన్ హాల్ నందు పాల్గొని చిన్నారులను నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని ఆశీర్వదించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.ఈ కార్యక్రమంలో వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి,ఖమ్మం నగర ఓ బి సి సెల్ చైర్మన్ బాణాల.లక్ష్మణ్, ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కళ్లెం.శేష్ రెడ్డి,ప్రభాకర్,రవి,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన మట్టా దయానంద్

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**





పెనుబల్లి మండలంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పర్యటించారు. పెనుబల్లి మండలం రామచంద్రపురం గ్రామంలో పర్యటించి గండిమెడ విశ్వనాథం కుమారుడు చిరంజీవి భవన మహేశ్వరి అన్నప్రాస వేడుకకు బయ్యాన్నగూడెం గ్రామానికి చెందిన చింత వెంకటేశ్వరరావు కుమార్తె ఉదయ మహాలక్ష్మి పుష్పలంకరణ వేడుకలకు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి పొట్లపల్లి వెంకటేశ్వరరావు, ఏఎంసీ రాజబోయిన కోటేశ్వరావు, షేక్ కరిముల్లా, బొర్రా కోటేశ్వరరావు,అలుగోజు చిన్నస్వామి, మాలోతు రాధాకృష్ణ, కావిటి శ్రీను, దొంతు మాధవ రావు, పెనుబల్లి మండలం, బయ్యాన్న గూడెం గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళ యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పలువురిని పరామర్శించిన సండ్ర



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పెనుబల్లి మండలంలోని పలువురిని పరామర్శించారు.

వియ్యంంజలి గ్రామానికి చెందిన గోగినేని రంగారావు కుమారుడు గోగినేని సురేష్ ఆకస్మికంగా మృతి చెందడంతో వియ్యం బంజర్ లో వారి గృహానికి వెల్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఉప్పలచిలక గ్రామ శాఖ అధ్యక్షులు చెమట వెంకటేశ్వరరావు ఇటీవల ప్రమాదంలో గాయపడగ వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మండల పార్టీ అధ్యక్షులు కనగాల వెంకటరావు, చెక్కిలాల మోహన్రావు, కొప్పుల గోవిందరావు, చెక్కిలాల లక్ష్మణరావు, మందడపు అశోక్ కుమార్, ఇతర బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈనెల9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

## -ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ
## -వైరా మండల అధ్యక్షురాలు బాణాల వెంకట్రావమ్మ పిలుపు

వైరా సూర్య మేజర్ న్యూస్:-

దేశవ్యాప్తంగా ఈనెల తొమ్మిదో తేదీన జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఈ సమ్మెకు దేశంలో గల అన్ని ట్రేడ్ యూనియన్లు మరియు రైతు సంగం వ్యవసాయ కార్మిక సంఘం, అన్ని ప్రజా సంఘాలతో పాటు భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా )కూడా మద్దతు తెలుపుతూ ప్రత్యక్షంగా సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ, వైరా మండల అధ్యక్షురాలు బాణాల వెంకట్రావమ్మ కోరారు. వైరా మండలం దాచాపురం గ్రామంలో ఐద్వా నూతన గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది.ఐద్వా గ్రామ అధ్యక్షురాలుగా మాగంటి సుందరమ్మ , కార్యదర్శిగా మాగంటి నాగమణి, ఉపాధ్యక్షురాలుగా మాగంటి పుల్లమ్మ, సహాయ కార్యదర్శిగా పుల్లమ్మ,మాగంటి భాగ్యమ్మ మరో 15 మందితో కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ మాట్లాడుతూ దేశంలో ప్రతి రోజు ఎక్కడో చోట స్త్రీలపై అత్యాచారాలు, లైంగిక వేధింపులు హత్యలు జరుగుతున్నాయని గత పది సంవత్సరాల మోడీ పాలలో అవి మరింత ఎక్కువ అయ్యాయని ఆమె విచారం ఎలా బుచ్చారు. కేంద్ర బిజెపి పాలనలో మైనార్టీలపై, క్రిస్టియన్ ల పై దాడులు జరుగుతున్నాయని వాటిని ఎదుర్కొనేందుకు మహిళలు ఉద్యమాలలోకి వచ్చి ప్రతి ఘటించాలని కోరారు. మన రాజ్యాంగంలో రాసుకున్న లౌకికత్వం ,ప్రజాస్వామ్యం, సార్వభౌమత్వానికి తూట్లు పొడిచే విధంగా పరిపాలన సాగిస్తూ రాజ్యాంగంలోకి హిందూ మత తత్వ, ఆర్ఎస్ఎస్ భావాలను చొప్పించాలని చూస్తున్న బిజెపి కేంద్ర ప్రభుత్వ విధానాలను రాజకీయపక్షాలు, ప్రగతిశీల వాదులు, ఖండించి పోరాడాలని కోరారు. ఈ సమావేశంలో నాగేంద్ర, ఎం తులసి, వసంత, మణెమ్మ, జమలమ్మ, మారతమ్మ, చిట్టెమ్మ, వేల్పుల రాజ్యలక్ష్మి, దయామణి, కల్పన సావిత్రమ్మ, నాగరత్నమ్మ తేరేజమ్మ అలివేలు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి

## - పూలమాలవేసి నివాళులర్పించిన డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్.

సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్:-



ఆదివారం నాడు భారత దేశ మాజీ ఉప ప్రధాని స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించినారు.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏ ఎం సీ చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ సుజలా రాణి, కమల్ పాషా సత్తుపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్స్, సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, ఇమ్మినేని ప్రసాద్ రావు, ఉడతనేని అప్పారావు మరియు సత్తుపల్లి మండలం పట్టణ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, మహిళ యూత్ కాంగ్రెస్ నాయకులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# గాంధీ కుటుంబం దేశానికి ఏం చేసింది..

## - ఏనుగుల రాకేష్ రెడ్డి తీవ్ర విమర్శలు

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :

గాంధీ కుటుంబం దేశానికి ఏం మేలు చేసిందని పథకాలకు వారి పేర్లు పెడుతున్నారని తెలంగాణలో ఎందరో మహనీయులు ఉన్నారని వారిని విస్మరించి ఇందిరమ్మ పేరుతో అనేక పథకాలు తీసుకురావడం వల్ల చాల దారుణమైన విషయమని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డి విమర్శించారు. ఆదివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సాయి గణేష్ నగర్ లో గల పార్టీ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకార్ల హయాంలో మన వారి పై కక్షపూరితంగా కేసులు పెట్టించిన చరిత్ర కాంగ్రెస్ కు ఉందన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి కేసీఆర్ ను తిట్టి అధికారంలోకి వచ్చాడని నాటి నుండి నేటి వరకు పాలన మరిచి కెసిఆర్ పైన దాడి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాడన్నారు. గ్యారెంటీలకు హామీ లేని సర్కార్ ను కాంగ్రెస్ నడుపుతోందని దుయ్యబట్టారు.ఆచరణకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్కు ఉందన్నారు. రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేశారని 19 వేల కోట్ల రుణాలు మాఫీ చేయకుండా తాత్సరం చేస్తుందన్నారు. రైతు భరోసా కింద ఒక రైతుకు



19 వేలకు పైగా బాకీ ఉందన్నారు. గాంధీ కుటుంబాన్ని తిట్టిన చరిత్ర రేవంత్ కు ఉందన్నారు. రాష్ట్రంలో ఒక నోటిఫికేషన్ వేయకుండా నిరుద్యోగులతో ఆటలు ఆడుకుంటున్నారని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలోనే నోటిఫికేషన్లు వేస్తే వాటిని పూర్తి చేసి తమ ఖాతాల్లో వేసుకునే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తుందన్నారు. ఒక్క నోటిఫికేషన్ కూడా వేయకుండా తత్సారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై నిరుద్యోగులు ఎదురు తిరిగే రోజులు దగ్గర ఉన్నాయని ఆయన విమర్శించారు. ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు భాషా బోయిన వీరన్న, ముత్యం కృష్ణారావు, కొప్పుల ఉపేందర్రెడ్డి,అక్కినపల్లి వెంకన్న, షేక్ మైబెల్లి, సంజీవరెడ్డి,ఉదయ్, రేణుబాబు తదితరులు ఉన్నారు.

# వృద్ధులకు చేయూత

వైరా సూర్య మేజర్ న్యూస్:



ఎటువంటి ఆర్థిక స్తోమత లేక వృద్ధాశ్రమాల్లో జీవిస్తున్న వృద్ధులకు అన్ని విధాలుగా సహకరించాలని ఉద్దేశంతో వృద్ధాశ్రమానికి పలు విధాలుగా తోడ్పాటున అందిస్తున్నామని వాసవి క్లబ్ జిల్లా అధికారి శ్రీ పెనుగొండ ఉపేంద్ర రావు అన్నారు గొల్లపూడి వృద్ధాశ్రమం నందు క్లబ్ అధ్యక్షులు రాయల నాగేశ్వరరావు అధ్యక్షతన వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుట్ట బడి పాఠశాల యందు ఆఫీస్ సబార్డినేట్ గా పనిచేస్తున్న యాస కృష్ణకుమారి తండ్రిగారైన కీర్తిశేషులు లక్ష్మీ నరసయ్య గారి ఐదవ వర్ధంతి సందర్భంగా వృద్ధాశ్రమం నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా అభినందనీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి మైలవరపు శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి గుండెల శరణ్, తాడికొండ రాము, యాస కృష్ణకుమారి, కొణతం రాజారావు, బండారు కృష్ణారావు, మొరిశెట్టి జనార్దన్, శ్రీను ,నరేష్, సైదమ్మ, ఆశ్రమ నిర్వాహకులు నరసింహారావు, కవిత తదితరులు పాల్గొనినారు

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాపు జగ్జీవన్ రావ్

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :



ఆదివారం నా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషిచేసిన సంఘ సంస్కర్త ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు భారత మాజీ ఉప ప్రధాని లిబాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని పురస్కరించుకొని ముందుగా వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు శ్రేణులతో కలిసి పాల్గొన్నారుఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు లు మాట్లాడుతూలి బాబూ జగ్జీవన్ రామ్ జయంతి భారతదేశ చరిత్రలో ఒక మనోహరమైన వ్యక్తి అని ఏప్రిల్ 5, 1908న బీహార్లోని చాంద్వాలో జన్మించిన ఆయన, ఒక యజమానిలా సామాజిక న్యాయం మరియు సమానత్వం కోసం పోరాడిన వ్యక్తి అని అన్నారు.బాబూ జగ్జీవన్ రామ్ మీ సాధారణ రాజకీయ నాయకుడు కాదు – ఆయన అణగారిన మరియు అణగారిన వర్గాల హక్కుల కోసం నిలబడిన సూపర్ హీరో. ఆయన పార్లమెంటు సభ్యుడు మరియు భారత ప్రభుత్వంలో క్యాబినెట్ మంత్రిగా కూడా పనిచేశారు, కానీ ఆయన నిజమైన సూపర్ పవర్ సామాజిక న్యాయం మరియు సమానత్వం పట్ల ఆయన అచంచలమైన నిబద్ధత కలిగి ఉన్న నాయకుడు అని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, సయ్యద్ గౌస్ సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్,దుద్దుకూరి వేంకటేశ్వరరావు,రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు యడ్లపల్లి సంతోష్,జెర్రిపోతుల అంజనీ కుమార్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేంద్ర, కొట్టేముక్కల నాగేశ్వరరావు, నగర ఓబీసీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, నగర ఐ యన్ టి యు సి అధ్యక్షులు నరాల నరేష్,జిల్లా ఓబీసీ సెల్ నాయకులు బోయిన వేణు, జాకీర్ హుస్సేన్, రమణ,భూక్యా సురేష్ నాయక్, వీరయ్య గౌడ్, కె నారాయణ, శ్రీనివాస్, రమణ, ఫరీద్ ఖాద్రి, యూసఫ్,బిక్కసాని స్వరూప, చల్లా ప్రతిభారెడ్డి, గుంటి భవాని, రమాదేవి, నీలవేణి, సుకన్య,అన్నపూర్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.

# నాగభరణ అలంకరణలో నిలదీశ్వరుడు

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....



పెనుబల్లి మండలం శ్రీ నీలాద్రీ శ్వర స్వామి వారి దేవస్థానం నందు నీలాద్రి, శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, ఉత్తరాయణం , ఆషాఢమాసం, శుక్లపక్షం , ఏకాదశి తిథి, ఆదివారం తొలి ఏకాదశి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు కోనేట్లో స్నానమాచరించి శ్రీ నీలాద్రీశ్వర స్వామి వారికి పంచామృతాలతో అభిషేకము అర్చనలు నిర్వహించారు. అభిషేకాల అనంతరం స్వామి వారు ఇత్తడి నాగ భరణ అలంకరణ లో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

సూర్య
సోమవారం 07 జూలై 2025

# మొహర్రం రోజు ఇల్లందులో అసువులు బాసిన కార్మికులకు శ్రద్ధాంజలి



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-**

గత 87 సంవత్సరాల క్రితం ఇల్లందు లో మొహర్రం పండుగ నాడు స్టట్ పిట్ గని ప్రమాదంలో మరణించిన అధికారులు,ఉద్యోగులకు జియం వి. కృష్ణయ్య ఇతర అధికారులు ఆదివారం నాడు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జియం కృష్ణయ్య మాట్లాడుతూ 1938వ సంవత్సరం ఇల్లందు లో దాదాపు 37 మంది పురుషులు, 6 గురు మహిళా ఉద్యోగులు మొత్తం 43 మంది మృతి చెందారనీ, ఇందులో భాగంగా ప్రతి ఏట వారి జ్ఞాపకార్థం మొహరం నాడు గని ప్రదేశంలో సంస్మరణ సభ నిర్వహించి శ్రద్ధాంజలి ఘటిస్తున్నామనీ అన్నారు. నాడు వారు వేసిన బాటలు నేటి భావితరానికి నాంది అయ్యాయనీ, ఆనాడు 1886 సం.లో డా.కింగ్ అనే భూగర్భ శాస్త్రవేత్త ఇల్లందు పరిసర ప్రాంతాల్లో బొగ్గు నిక్షేపాలు ఉన్నాయని కనుగొనడం జరిగిందనీ పేర్కొన్నారు. అప్పుడు ఉన్న బ్రిటీషర్స్ దక్కన్ కంపెనీ పేర 1889లో ఇక్కడ బొగ్గు బావులు తవ్వడం ప్రారంబించి మొట్టమొదటిసారిగా సింగరేణిలో 59,671 టన్నుల బొగ్గును ఉత్పత్తి చేశారని అన్నారు. దురదృష్ట వశాత్తు 1938 మార్చి 12 వ తేదీ ఒక పెద్ద ప్రమాదం సంభవించిందనీ,అనాడు స్టట్ ఫిట్ ఇంక్లైన్ కు దగ్గరగా 100 మీటర్ల లోతులో ఉన్న కింగ్ సీమ్ బొగ్గును 9 నెలలుగా తీస్తున్న సమయంలో ఈ సాండ్ స్టోవింగ్ లేటెస్ట్ టెక్నాలజీ లేక కేవలం కేవింగ్ మెథడ్ ద్వారా పనిచేయడం జరిగిందనీ అన్నారు. అయితే ఐసోలేషన్ గోడలు కట్టడం కొరకు అక్కడ ఉన్న షెల్ బొగ్గు పెల్లలను వాడేవారని, వినేపద్యంలో నుండి బోర్వెల్ వేసి దాని ద్వారా



మట్టి నీరు పంపించి గోడలు నిర్మించే ప్రక్రియ చేపట్టారని, 1938 మార్చి 12వ తేదీ రాత్రి 11 గంటలకు ఒక పెద్ద బండ కూలడంతో విషవాయువు వెలువడిందని ఆ సమయంలో అక్కడ పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు పీల్చడం ద్వారా ప్రాణాలు కోల్పోవడం జరిగిందని అన్నారు. ఈ ఘటనను పురస్కరించుకొని సింగరేణి వ్యాప్తంగా యాజమాన్యం మొహర్రం పండుగ నాడు సెలవుదినంగా ప్రకటించి ఇల్లందు ఏరియాను వారాంతపు సెలవుగా ప్రకటించారని అన్నారు. ఈ కార్యక్రమంలో, ఏ.జి.ఎం(ఐ.డి) యం.గిరిధరరావు, ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు, డిజియం (పర్సనల్) అజ్మీరా తుకారాం, డిజియం (సివిల్)రవి కుమార్, డిజియం (ఏరియా వర్క్ షాప్) నాగరాజు నాయక్, ఇతర అధికారులు రామదాస్, అంజి రెడ్డి, శివ కుమార్, యాన్.సతీష్, అజయ్, ఇల్లందు అధికారుల సంఘం అధ్యక్షులు శివప్రసాద్ గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభం

**-10వ తరగతి,ఇంటర్మీడియట్ చదివేందుకు అవకాశం**

**- తహశీల్దార్, ఎంఈఓ**

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి నూతనంగా తెలంగాణ సార్వత్రిక విద్యా విధానం(ఓపెన్ స్కూల్) కొరకు ఆసక్తి ఉన్న వారి నుంచి మండల అధికారులు దరఖాస్తులు కోరుతున్నారు. ఓపెన్ స్కూల్ 10వ తరగతి, ఇంటర్మీడియట్ చదివేందుకు జూలూరుపాడు ఉన్నత పాఠశాల కేంద్రం నుండి ఓపెన్ స్కూల్ ప్రారంభం అడ్మిషన్లు జరుగుతున్నాయని మండల తహశీల్దార్ టి శ్రీనివాస్, ఎంఈఓ బానోత్ జూంకిలాల్ పేర్కొన్నారు. చదువు మధ్యలో నిలిపివేసిన వారు ప్రతిరోజూ పాఠశాలలకు వెళ్లలేని వారి కొరకు తెలంగాణ సార్వత్రిక విద్యా విధానం ద్వారా చదువుకునే అవకాశాన్ని తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ కల్పిస్తుందని తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలలో ఓపెన్ స్కూల్,ఇంటర్మీడియట్ చదివి ఉత్తీర్ణత పొంది ఉన్నత చదువులకు,ఉద్యోగాలలో పదోన్నతులకు ప్రభుత్వ అవకాశం కల్పించిందని పేర్కొన్నారు. ఆసక్తి గల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల తహశీల్దార్, ఎంఈఓ కోరారు.



ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు పొందేందుకు 10వ తరగతి కొరకు మునుపటి టి సి, జనన,కుల ధ్రువీకరణ పత్రాలు,ఆధార్ కార్డు జిరాక్స్,పాస్ ఫోటో ఇవ్వాలని,ఇంటర్మీడియట్ కొరకు 10వ తరగతి మార్కుల మెమో, కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ జిరాక్స్, పాస్ ఫోటో లతో జూలూరుపాడు ఉన్నత పాఠశాల కో ఆర్డినేటర్ టి లక్ష్మీ నరసయ్య,అసిస్టెంట్ కోఆర్డినేటర్ నంద్రు గురుమూర్తి స్కూల్ అసిస్టెంట్ ను 95026 29607 ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించాలని తెలిపారు.

# లోక్యతండాలో వీరన్న స్వామి దేవాలయం ఘనంగా వార్షికోత్సవ వేడుకలు...



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

మండలంలోని లోక్యతండ గ్రామంలో వెలిసియున్న వీరన్న స్వామి దేవాలయంలో ఆదివారం ఏకాదశి పర్వదినం సందర్భంగా వార్షికోత్సవం వేడుకలను బంజారులు ఘనంగా జరుపుకున్నారు. తండాకు



చెందిన గిరిజనులు బోనాలతో లోక్యతండా నుంచి ర్యాలీగా ఆలయం వద్దకు చేరుకొని వీరన్న స్వామికి బోనాలు చెల్లించుకున్నారు. ఆటపాటలతో, బంజారా నృత్యాలతో సందడి చేశారు. దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు తేజావత్ శ్రీను, మాజీ జడ్పీటీసీ వడ్తియా రాంచంద్రు నాయక్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్తియా సెత్రామ్ నాయక్ దంపతులు పాల్గొనగా, అర్చకులు చిలకమ్మరి స్వామినాథ్ ప్రత్యేక అభిషేకాలు చేసి, పూజలు చేశారు. ఈ సందర్భంగా బాధ్యులు మాట్లాడుతూ ఈ ఏడాది బాగా వర్షాలు కురవాలని, పాడి పంటలు బాగా పండాలని, ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ వీరన్న స్వామికి పూజలు చేస్తున్నామని తెలిపారు.

# అత్యంత భక్తి శ్రద్ధలతో తొలి ఏకాదశి పూజలు

**-పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన భక్తులు**

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**



తొలి ఏకాదశి సందర్భంగా మండలంలోని పలు దేవాలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు. గ్రామాల్లోని దేవాలయాల్లో తొలి ఏకాదశి పార్వదినాన్ని పురస్కరించుకొని ఆలయాల అర్చకులు భక్తులతో ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సంవత్సరం పడి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని భక్తులు పూజలు చేశారు.

# బాల కార్మికుల, బాల్య వివాహాల చట్టాలపై అవగాహన

**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-**



తెలంగాణ రాష్ట్ర ఉత్తమ పారా లీగల్ వాలంటీర్ సతీష్ ఖండేల్వాల్ ఆధ్వర్యంలో న్యాయ సేవాధికార సంస్థ, బాల్య వివాహాలు, బాల కార్మికుల నిర్మూలన చట్టాలపై అవగాహన కలిగించారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండటం ద్వారా నేరాలను నివారించవచ్చునని, తమ తమ హక్కులను కాపాడుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమములో మానుకోట అంచల్ ప్రబారి హనుమంతు భద్రాద్రి కొత్తగూడెం ఆంచల్ యోజన ప్రముఖ్ ఉషా కార్యాలయ ప్రముఖ దేవ్ సింగ్ ప్రశిక్షణా ప్రముఖ్ రాజేశ్వరి మానుకోట, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏకల్ అభియాన్ పూర్తి సమయ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముగిసిన మొహర్రం వేడుకలు



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్):**

టేకులపల్లి మండలంలో మొహర్రం (పీరీల పండుగ) ఆదివారం ఘనంగా ముగిశాయి. మండలంలోని బోడు, తావుర్యాతండా, టేకులపల్లి తోపాటు తదితర గ్రామాల్లో పీర్ల పండుగలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. కుల మతాలకతీతంగా ఈ వేడుకలను జరిపారు. మొహరం నెల ప్రారంభంలో పీరీలను ఆశూర్ ఖానాలో కూర్చోబెట్టి పది రోజుల పాటు ఆశుర్ ఖానా వద్ద అగ్నిగుండం ఏర్పాటు చేసి తెలంగాణ యాసలో చుట్టూ తిరుగుతూ పాటలను పాడారు. పదవరోజు పీరిలాను ఆయా గ్రామాల్లో డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగించి సాయంత్రం చెరువుల వద్దకు నీటి బావుల వద్దకు తీసుకెళ్లి శాంతింపజేశారు. గ్రామాల్లో వివిధ వేషధారణలు వేసి ప్రజలు వేడుకల్లో పాల్గొన్నారు. భక్తులు భారీ ఎత్తున హాజరై పీరీలకు కుడుకలు దట్టీలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గత పది రోజులుగా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఆదివారంతో మొహరం వేడుకలు ముగిసాయి. ఈ కార్యక్రమంలో బోడులో భూక్యా సైదులు, టేకులపల్లిలో మూడ్ బిచ్చు, మూడ్ రమణ, మూడ్ రమేష్, మూడ్ రాజ్ కుమార్, మూడ్ గణేష్, మూడ్ కృష్ణ, గుగులోత్ నాగేశ్వరావు, హుస్సేన్, సైదులు, రమేష్, లోకేష్, శేఖర్, చందు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీలో ఆత్మీయ పలకరింపులు ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమైన ఎమ్మెల్యే జారె




### ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరుతున్న విధానాలపై ఆరా

### వ్యక్తిగత సమస్యలు,స్థానిక సమస్యలు నిర్భయంగా వివరించండి

**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్ ) –** అశ్వారావుపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ వినూత్న కార్యక్రమం ఆర్టీసీలో ఆత్మీయ పలకరింపులు కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా దమ్మపేట మండలం ముష్టిబండ గ్రామం నుంచి అశ్వారావుపేట వరకు ప్రజలతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. ప్రయాణంలో ప్రజలతో ఆత్మీయంగా మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు వారికి ఎలా అందుతున్నాయో ఏవైనా సమస్యలు ఎదురవుతున్నాయా అని ఆరా తీశారు. ప్రజలు స్వేచ్ఛగా భయపడకుండా తమ సమస్యలు తెలిపేందుకు ప్రోత్సహించారు. ప్రభుత్వం అందించే ఉచిత బస్సు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, విద్య, ఆరోగ్య పథకాలు వంటి అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రజలతో నేరుగా మమేకమవుతూ సమస్యలను అర్థం చేసుకునేందుకు ఇలాంటి కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని వివరించారు.

# అర్హులైన అందరికి ఇందిరమ్మ ఇళ్ళు





### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్ –** గుడి లేని ఊరు ఉంటుందేమో కానీ.. ఏ గూడానికి, ఏ తండాకు, ఏ మారుమూల గ్రామానికి వెళ్లినా ఇందిరమ్మ ఇల్లు మాత్రం ఉంటుందని, అది ఇందిరమ్మ ప్రభుత్వ గొప్పతనమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్ లో సుజాత నగర్, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, పాల్వంచ మండలాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాలను రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ లతో కలిసి పంపిణి చేశారు. అనంతరం లక్ష్మీదేవిపల్లి మండలం సీతారాంపురం వాగుపై రూ 1కోటి వ్యయంతో హైలెవల్ బ్రిడ్జి, బంగారుచెలక చింతపెంటి గూడెం పారేటివాగుపై నాలుగు కోట్ల రూపాయల డీఎంఎఫ్టి నిధులతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలు పాలించిన నాయకులు రూ 8 లక్షల 19 వేల కోట్ల అప్పులు చేశారని వాటికి వడ్డీలు కడుతూనే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో కొన్ని అమలు చేశామని రాబోయే రోజుల్లో మిగిలిన పథకాలు అమలు చేస్తామన్నారు. అర్హులైన వారికి రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్, రైతులకు సన్న వడ్లకు రూ 500 బోనస్, రేషన్ కార్డుకు సన్నబియ్యం లాంటి సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నామని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేక పోయినా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాన్నారు. కొద్దిరోజుల క్రితమే అర్హులైన రైతులందరీ ఖాతాల్లో ఎకరానికి రూ. 12వేల చొప్పున తొమ్మిది వేల కోట్ల రూపాయలు వేయడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, తూము చౌదరి, పెద్ద బాబు, కోనేరు చిన్ని, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, సొసైటీ చైర్మన్ మండే హనుమంతరావు, పెద్దమ్మతల్లి గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగా సీతారాములు, రైల్వే, టెలికాం, ఆర్టీఐ బోర్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, బోదాసు కనకరాజు, బాదర్ల జోషి, ఐఎన్టీయూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, మైనారిటీ జిల్లా కార్యదర్శి ఎండి గౌస్ పాషా, కాంగ్రెస్ నాయకులు బాలపాసి, తలుగు అనిల్, పరమేష్ యాదవ్, పోస్ట్ ఆఫీస్ వాసు , కేకే శ్రీను, సుజాతనగర్ మండలం కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, కున్సోత్ కిషన్, పూనెం శ్రీనివాస్, బండా వెంకటేశ్వర్లు, అఫ్సర్ ఖాన్, అయూబ్ ఖాన్, కూచిపూడి జగన్, ఐకి సత్యనారాయణ, మహిళ కాంగ్రెస్ నాయకురాళ్లు వాణిరెడ్డి, హైమావతి, జోగు రమాదేవి, యూత్ కాంగ్రెస్ నాయకులు గులాం మతిన్, కసనబోయిన రామ్మూర్తి, పాల సత్యనారాయణ రెడ్డి, సాయి, ప్రణయ్, మతిన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## టేకులపల్లిలో చిన్నారుల ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహణ




**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** టేకులపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఖమ్మం పట్టణానికి చెందిన జనని చిల్డ్రన్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం చిన్నారుల కోసం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. జననీ చిల్డ్రన్స్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ వి దేవేందర్, వైద్యులు డాక్టర్ సునీత, సిబ్బంది కలిసి 100మంది చిన్నారులకు వివిధ రకాల వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వి దేవేందర్ పవర్ మాట్లాడారు. మారుమూల గిరిజన ఏజెన్సీ ప్రాంతాలలో 0 నుండి 18 సంవత్సరాల వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పిల్లలకు ఆరోగ్యశ్రీ ద్వారా ఆసుపత్రిలో చికిత్స చేయటం జరుగుతుందని ఈ అవకాశాన్ని ఉమ్మడి జిల్లాలలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ , కిరణ్ తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## గిరిజన దర్బార్‌కు అధికారులు సకాలంలో హాజరు కావాలి

### భద్రాచలం ఐటిడి ప్రాజెక్టు అధికారి బి, రాహులు..



**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్ )–** భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్ర మానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన వివో బి, రాహుల్ ఆదేశించారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా శ్యాం ప్రకాష్ ముఖర్జీ జయంతి వేడుకలు




**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్ )–** పాల్వంచ పట్టణంలో ఆఖండ భారతావని కోసం ప్రాణాలర్పించిన భరతమాత ముద్దు బిడ్డ జన సంఘు వ్యవస్థాపకులు శ్యామ్ ప్రకాష్ ముఖర్జీ జయంతి వేడుకలు బీజేపీ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. వారి జయంతి పురస్కరించుకొని పాల్వంచ పట్టణ బిజెపి నాయకులు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిజెపి నాయకులు, కార్యకర్తలతో మొక్కలు నాటారు. జిల్లా బిజెపి నాయకులు బుడగం రవికుమార్ స్వగృహంలో బూతు నెంబర్ 67 శ్రీనగర్ కాలనీలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ నాయకులు సీతారామ్ నాయక్,యడ్లపల్లి శ్రీనివాస్ కుమార్ జిల్లా అధికార ప్రతినిధి పోనిశెట్టి వెంకటేశ్వర్లు, దున్నపోతుల రాజు, వెంకట్ నాయక్, కేసరి గిరి గౌడ్ కాల్వ ప్రసాద్, బానోత్ వీర ప్రతాప్ కనగాల క్రాంతి, బత్తులవెంకటేశ్వర్లు, శీను,తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ, వాసవి మాతలకు ఆషాడసారె అందజేసిన ఆర్యవైశ్య సంఘం..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** దమ్మపేట మండల కేంద్రంలో గల శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆషాడ మాసం సందర్భంగా ఆలయంలో వేంచేసియున్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారు వాసవి మాతకు ఆషాడ మాస సారే ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ నేపథ్యంలో ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. అమ్మవార్లు శాకంబరీ అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తులు శ్రీ విజయ మహాగణపతి మరియు శ్రీమట్టి భక్తాంజనేయ స్వామి వారి ఆలయం ఆలయం నుండి కావిడితో మేళతాళాలతో ఊరేగింపుగా అయ్యప్ప స్వామి దేవాలయం వద్దకు విచ్చేశారు. అనంతరం ప్రత్యేక పూజలు అనంతరం మహిళలు అమ్మవార్లకు చీర సారె సమర్పించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు ఆలయం వద్ద నారాయణ సేవ(అన్న దానం) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దారా యుగంధర్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దారా మల్లికార్జున రావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి రాంబద్రం, దారా ప్రసాద్ వాసవి క్లబ్ అధ్యక్షులు మండవల్లి సురేష్, ప్రదీప్ వినోద్ సాయిరాం, వెంకటేశ్వరరావు, ఎల్ఐసి మాడా లక్ష్మీనారాయణ, గంగిశెట్టి వెంకన్న,అఖిల్, పోసి, దారా తాతరావు, సత్తిపండు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ఏఐఎస్ఎఫ్ 4వ జిల్లా మహాసభ

### జిల్లా అధ్యక్షుడిగా ఎస్కే షాహిద్



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్) –** పాల్వంచ వేదికగా అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 4వ జిల్లా మహాసభ ఏర్పాటు చెయ్యడం జరిగింది. జిల్లా అధ్యక్షుడిగా ఎస్కే షాహిద్ ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సంధర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు ఎస్కే షాహిద్ మాట్లాడుతూ బకాయి ఉపకారవేతనాలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తూ విద్యకు దూరంచేస్తోందని, ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థులను గెంటివేసే పరిస్థితులకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని విమర్శించారు. ప్రధానమైన ఉపకారవేతనాల సమస్యతోపాటు ఇతర తొమ్మిది అంశాలపై మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించిందని, ఈ తీర్మానాల అమలు, సాధనకోసం జిల్లావ్యాపితంగా మిలిటెంట్ ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు. ప్రధానంగా భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ అమలు, సంక్షేమ హాస్టళ్లు, వసతిగృహాల్లో మౌలిక వసతులు, ప్రభుత్వ విద్య సంస్థల బలోపేతం, ఖాళీల భర్తీ, సొంత నూతన భవనాలు, ప్రైవేటు విశ్వవిద్యాలను అనుమతుల రద్దు, కేంద్రం తీసుకొచ్చిన నూతన విద్యావిధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని తెలిపారు. ఏఐఎస్ఎఫ్ చేపట్టబోయే ఉద్యామాలు విద్యార్థులు సహకరించాలని కోరారు.

## బడుగు బలహీన వర్గాల శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమించిన మహోన్నత వ్యక్తి జగ్జీవన్ రామ్

**రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) - పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించిన మహోన్నత వ్యక్తి బాబూ జగ్జీవన్ రామ్ అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ప్రముఖ స్వతంత్ర సమర యోధుడు, మాజీ ఉప ప్రధాని, దివంగత బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఆదివారం పాల్వంచ అయ్యప్ప నగర్ లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అనగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరగని కృషి చేశారన్నారు. జగ్జీవన్ రామ్ ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ కార్యకర్తలు పేద ప్రజల సంక్షేమం కోసం పాటుపడాలని కొత్వాల పిలుపునిచ్చారు.కాంగ్రెస్ నాయకులు కటుకూరి శేఖర్, కొత్తపల్లి రవి కుమార్ ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు ఎస్వీఆర్కే ఆచార్యులు, వై వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటాచారి, షేక్ చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు, కాపా శ్రీను, వాసు మల్ల సుందర్రావు, సందు ప్రభాకర్, ధర్మసోత్ ఉపేందర్, దాసరి యాకయ్య, మాలోత్ కోటి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ 39 వ వర్ధంతి వేడుకలు



కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన రామవరం పట్టణంలోని అంబేద్కర్ భవన్ (మాదిగ సంక్షేమ సంఘం) ఆధ్వర్యంలో దివంగత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 39 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాదిగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొయ్యడ వెంకన్న అధ్యక్షత వహించగా జిల్లా నాయకులు కొత్తూరు మదనయ్య, జంగం కృష్ణ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ ఫెలోషిప్ అవార్డు గ్రహీత బరిగెల భూపేష్ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఈ దేశానికి ఉప ప్రధానమంత్రిగా దేశ ప్రజలకు అనేక సేవలు చేసి అనగారిన వర్గాల అభివృద్ధికి ఎంతో తోడ్పాటు అందిస్తూ సామాజిక న్యాయం కోసం 1935 లో "ఆల్ ఇండియా డిప్రెసెడ్ క్లాసెస్ లీగ్" ఏర్పాటు చేసి అనేక మందిని జాగ్రత్త చేయడం జరిగిందని, 1937 లో అతి చిన్న వయసులో బీహార్ నుండి అసెంబ్లీలో అడుగు పెట్టడం జరిగిందన్నారు. ఈ దేశంలోనే పార్లమెంటులో 40 ఏళ్లుగా అనేక రంగాల్లో మంత్రి పదవిని చేపట్టిన ఏకైక వ్యక్తి అని తెలిపారు. 1971లో ఇండో పాకిస్తాన్ యుద్ధంలో రక్షణ శాఖ మంత్రిగా ఉన్న జగ్జీవన్ రామ్ చాకచక్యంగా వ్యవహరించి బాంగ్లాదేశ్ ఏర్పడడంలో తోడ్పడ్డారు అన్నారు. జగ్జీవన్ రామ్ కుమార్తె అప్పటి పార్లమెంట్ స్పీకర్ మీరా కుమారి 2014లో భరత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఆమోదం తెలిపారని ఈ సందర్భంగా భూపేష్ అన్నారు. జిల్లా కార్యదర్శి సామర్ల సమ్మయ్య, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బరిగెల భూపేష్, జిల్లా నాయకులు తిప్పారపు ఎల్లయ్య, మద్దికుంట గణేష్, నమిల్ల మధు, వెంకట్రావు, ఇల్లందుల పోచయ్య, ఎం రాజేశ్వరరావు, తదిరులు పాల్గొన్నారు.

# అంతరించిపోతున్న అడవులు

**మానవ మనుగడకు ముప్పు**

**గుట్టలనైనా కాపాడుకోండి....**

**భూముల అన్యాక్రాంతాన్ని అరికట్టండి**

**ఏటా 1.20కోట్ల ఎకరాల అటవీ విస్తీర్ణం తగ్గు ముఖం**

**అడవుల సంరక్షణకు నడుంబిగించిన ఐక్య రాజ్య సమితి**



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) : మనిషి తన స్వార్థం కోసం ఏకంగా ప్రకృతితోనే చెలగాటమాడేందుకు సైతం సిద్ధమయ్యాడు. ప్రాణ వాయువును అధిక శాతం ఉత్పత్తి చేసే అడవులను... అందులో ఉండే వన్య ప్రాణులను సైతం డిస్టర్బ్ చేస్తున్నాడు. ఫలితంగా మనిషి వాతావరణంలో పెను మార్పులను చవిచూస్తున్నాడు. ఇందుకు ప్రధాన కారకులుగా ప్రభుత్వ పాలకులు, హోదాలో ఉన్న అధికారులని పలువురు పర్యావరణ ప్రేమికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అడవుల నరికివేత వల్ల వన్య ప్రాణులకు తీవ్రమైన నష్టం కలుగుతుంది. వన్య ప్రాణులు తమ సహజ ఆవాసాలను కోల్పోతాయి, ఆహారం దొరకక ఇబ్బంది పడతాయి, వేటగాళ్ళ బారిన పడే అవకాశం పెరుగుతుందని పర్యావరణ నిపుణులు చెబుతున్నారు.

### అరణ్య రోదనను ఆలకించాలి అటవీశాఖ అధికారులారా...



గుబురు గుబురుగా ఉండే పచ్చని చెట్లు... దానిపై ఆధారపడి జీవించే జీవ రాశుల రోదనను ఆలకించేదెవరు... మహా వృక్షాలను నేల మట్టం చేసి స్వప్రయోజనాలకు ఫర్నీచర్ పేరిట వాడుకొని అడవులను చదునుగా చేశారు. అన్యాక్రాంతమైన గుట్టలనైనా కనీసం కాపాడుకోవాలని పిలుపునిస్తున్నారు పర్యావరణ ప్రేమికులు. అడవుల్లో పచ్చదనం లేకపోవడంతో పర్యావరణంలో పెను మార్పులు, మానవ మనుగడకు పెను ప్రమాదం పొంచి ఉందని లబోదిబోమంటున్నారు. అటవీశాఖ అధికారులారా ఒక్క సారైన ఆలోచించాలంటూ గళమెత్తుతున్నారు.

### అడవుల సంరక్షణకు నడుంబిగించిన ఐక్య రాజ్య సమితి

ఐక్య రాజ్య సమితి అంచనా ప్రకారం ఏటా 1.20 కోట్ల ఎకరాల అటవీ విస్తీర్ణం హరించిపోతుందని అంచనా ప్రకారం లెక్కలు తేల్చాయి. దీన్ని అధిగమించడానికి నడుం బిగించి అడవుల్లో కాపాడాల్సిన అవశ్యకత ఎంతైనా అవసరమని 2012లో ఒక తీర్మానంచేసి ప్రతి ఏటా మార్చి 21న అంతర్జాతీయ అటవీ సంరక్షణ దినోత్సవం నిర్వహించాలని నిర్ణయించింది. దానిలో భాగంగా దేశంలో 27రాష్ట్రాల్లో అడవుల పెంపకానికి 2019 సంవత్సరంలో రమారమి రూ.47వేల కోట్లు మంజూరు చేసింది. ఈ విధుల ద్వారా ప్రత్యేకంగా అడవులకు, వన్య ప్రాణ సంరక్షణ, అగ్ని ప్రమాద నివారణ, అడవుల పెంపకం ఆవశ్యకత గుర్తించి "కంపా" పథకం రూపుదిద్దుకుంది. విరివిగా మొక్కలు నాటి అడవుల విస్తీర్ణం పెంచటానికి మాత్రమే కంపా నిధులను వినియోగించాలని కేంద్ర పర్యావరణ మంత్రి ప్రకాశ్? జావదేకర్? రాష్ట్రాలకు సూచించారు. సిబ్బంది జీతాల చెల్లింపులు, ప్రయాణ భత్యాలు, వైద్య అవసరాలకు ఆ నిధులను ఖర్చు చేయటం తగదని పేర్కొన్నారు. పరిహారక అటవీకరణ నిర్వహణ, ప్రణాళిక ప్రాధికార సంస్థ (సీఎంపీఏ-కంపా) ద్వారా రాష్ట్రాలకు కేటాయిస్తున్న నిధుల్లో 80శాతాన్ని అడవుల పెంపకం, మొక్కలు నాటడానికి, మిగిలిన 20శాతం నిధుల్ని వాటి సంరక్షణకు వెచ్చించాల్సి ఉంటుందని చెప్పారు.

### వన్య ప్రాణులకు కానరాని నష్టం :

దేశంలో యావత్ ప్రజలకు, వన్య మృగాలకు, క్రిమి కీటకాల పక్షి జాతులకు, కానరాని నష్టం ఏర్పడుతుంది. మూగ జంతువులు రోధిస్తున్నాయి. అడవిలో తలదాచుకుని స్థావరాలను ప్రమాదకరమైన జంతువులు పల్లెలు పట్టణంలోకి ప్రవేశించి దాడులు చేస్తున్నాయి. అటవీ సంపద కోల్పోవడం వన్య మృగాలకు సరైన ఆహారం, వేసవి కాలం దాహం తీర్చుకోవడం సమీప పల్లె ప్రాంతాలకు చెరువుకి వేటగాళ్ల చేతిలో బలైపోతున్నాయి.

### పర్యావరణ సమతుల్యత కోల్పోవడానికి పాలకులే కారణం :

పాలకుల పట్టించుకోకపోవడం వల్లే పర్యావరణానికి ముప్పు వాటిల్లింది. అడవుల సంరక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేలాది కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తున్నాయి. పాలకులు తమ స్వార్థ రాజకీయాల కోసం అడవులపై దృష్టి సారించకపోవడం, పదవి కోసం వాగ్దానాలుచేసి వాటిని ఆచరణ పెట్టడానికి కేవలం అడవిని ఆయుధంగా మలుచుకొని సహకరించడమే, హామీలు ఇవ్వడంతోనే పర్యావరణ పాలకుల వాగ్దానం ప్రమాదంగా మారిందని పర్యావరణ ప్రేమికులు వారి ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అన్ని రాజకీయ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, పాలకులు సమిష్టిగా దృష్టి సారిస్తే పర్యావరణ కాలుష్యం నియంత్రణకు ఎంతో మేలు జరుగుతుందని ఆశిద్దాం.

## వన మహోత్సవంలో స్వయంగా 500 మొక్కలు నాటిన సింగరేణి సిఎండి

**ప్రతి అడుగు పచ్చదనం నినాదంతో ముందుకు పోవాలని కోరిన చైర్మన్**

**చైర్మన్‌తో కలిసి మరో 500 మొక్కలు నాటిన సింగరేణి అధికారులు ,ఉద్యోగులు ,కార్మిక నాయకులు**

**ఈ ఏడాది 45 లక్షల మొక్కలు నాటనున్నట్లు వెల్లడి**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- రాష్ట్ర ప్రభుత్వ వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం రామగుండం -1 ఏరియాలో సింగరేణి సిఎండి ఎన్. బలరామ్ పార చేత పట్టుకొని స్వయంగా 500 మొక్కలు నాటి అందరికీ స్ఫూర్తిగా నిలిచారు.తెలంగాణ ట్రీ మ్యాన్‌గా పేరు తెచ్చుకున్న ఎన్. బలరామ్ 2019 నుండి ఇప్పటి వరకు ఆయన సింగరేణి వ్యాప్తంగా 52 ప్రదేశాలలోస్వయంగా 19,570 మొక్కలను నాటగా అవి నేడు వనాలుగా పెరుగుతున్నాయి.ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆయనతోపాటు ఏరియా జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ ఇంకా ఇతర అధికారులు, కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు కూడా పాల్గొని మరో 500 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని , ప్రతి అడుగు పచ్చదనం చేసేలా ప్రతి ఒక్కరూ తమకు గల ఖాళీ ప్రదేశాల్లో కనీసం మూడు మొక్కలను నాటాలని ,వాటిని పెంచాలని కోరారు. భావితరాలకు మన వారసులకు మనం ఆస్తులు ఇవ్వాల్సిన అవసరం లేదని మొక్కలను పెంచి వారికి అందిస్తే అదే గొప్ప ఆస్తి అని ఆయన పేర్కొన్నారు.సింగరేణి సంస్థ ఇప్పటికే 14 వేల హెక్టార్లలో ఏడు కోట్లకు పైగా మొక్కలను నాటిందని ,అవి నేడు పెద్ద వనాలుగా పెరుగుతున్నాయి అన్నారు. కాబట్టి సింగరేణి ప్రాంతాలు ఇతర ప్రాంతాల కన్నా తక్కువ ఉష్ణోగ్రతలు కలిగి ఉంటున్నాయని, ఇది కేవలం మొక్కలు నాటడం వలన మాత్రమే సాధ్యపడిందన్నారు. కొత్త గనులు ప్రారంభిస్తున్నప్పుడు, రోడ్ల విస్తరణ



సందర్భంగా అక్కడ ఉన్న వృక్షాలను తొలగించాల్సి వచ్చినప్పుడు వాటిని నరికి వేయకుండా వాటిని ట్రాన్స్ లోకేషన్ పద్ధతిలో వేరేచోటికి తీసుకెళ్లి తిరిగి నాటడం జరిగిందని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణకు వ్యక్తిగతంగా ప్రథమ ప్రాధాన్యతనిస్తూ మొక్కలు నాటుతూ వస్తున్నానని, తాను నాటిన మొక్కలు 40 మినీ వనాలుగా పెరగడం ఎంతోసంతోషంగా ఉందన్నారు. సింగరేణి కాలరీస్ కంపెనీ ఈ ఏడాది 45 లక్షల మొక్కలను నాటాలని లక్ష్యంగా పెట్టుకుందని ,ఇప్పటికే సుమారు ఐదు లక్షల మొక్కలు నాటడం జరిగిందన్నారు. అన్ని ఏరియాల్లో మొక్కలు నాటి కార్యక్రమాన్ని ఉధృతంగా చేపట్టాలని ఆయన కోరారు .ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ మాట్లాడుతూ ఒక సంస్థకు ఉన్నతాధికారిగా చైర్మన్ గా ఉన్నఎన్. బలరామ్ స్వయంగా మొక్కలు నాటుతూ అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచారని, ఆయనను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో సిఎంఓఎఐ అధ్యక్షులు బి. మల్లేష్, ఏఐటియుసి, డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ , ఏరియా ఉన్నతాధికారులు ఎజెంట్స్ మేనేజర్లు, కార్మికులు కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బలహీనపడ్డ అమెరికా ఆధిపత్యం

**-ఆధిపత్యం కోసమే అమెరికా సుంకాల యుద్ధం..**
**-మతోన్మాద మత్తు ఎక్కిస్తున్న బిజెపి**
**-కాంగ్రెస్ ప్రభుత్వంపై సన్న గిల్లుతున్న ఆశలు..**

సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి జూలై6)ప్రపంచంలోని అమెరికా ఆధిపత్యం బలహీన పడుతుందని దానిని పునరుద్ధరణ కోసమే అమెరికా ట్రంప్ సుంకాల యుద్ధం సాగిస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు. కారేపల్లి మండలం గాంధీనగరంలో నిర్వహిస్తున్న రాజకీయ శిక్షణ తరగతులలో బొంతు రాంబాబు పాల్గొని మాట్లాడుతూ అమెరికా తన స్వప్రయోజనాల కోసం ప్రపంచ దేశాలను బెదిరిస్తూ వాణిజ్య ఒప్పందాలు చూసుకోవాలని డిమాండ్ చేస్తున్నారన్నారు. అమెరికా తయారీ వస్తువుల దిగుమతులపై సుంకాలు తగ్గించాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బెదిరింపులకు దిగుతున్నారని తెలిపారు. అధికారం కోసం బిజెపి అడ్డ దారులు తొక్కుతుందని విమర్శించారు. ప్రజలను మత మత్తులో ఉంచి పాలన చేస్తుందని విమర్శించారు. మేకిన్ ఇండియా, మేడిన్ ఇండియా అంటూ నిరుద్యోగులను మోసగించిదన్నారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందాలు జరిగితే దేశానికి ఉరితాడు అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ వ్యవసాయ రంగంపై కార్పొరేట్ సంస్థల కనబడుతుందని కార్పొరేట్ శక్తులకు మోడీ ప్రభుత్వం సహకరిస్తుంది అని అన్నారు. కార్పొరేట్ సంస్థల అనుకూలంగా తీసుకువచ్చిన మూడు వ్యవసాయ చట్టాలపై రైతులు ఢిల్లీ సరిహద్దుల్లో 13 నెలలు పోరాటం చేశారని తెలిపారు రైతు పోరాటానికి తలొగ్గిన మోడీ ఆ చట్టాలను రద్దు చేస్తామని మాట ఇచ్చి, వాటిని దొడ్డి దారిన అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై అన్ని వర్గాలు ఎన్నో ఆశలు




పెట్టుకున్నాయని ప్రస్తుతం అవలంబిస్తున్న విధానాలతో ప్రజల ఆశలు సన్నగిల్లుతున్నాయని అన్నారు. రైతు రుణమాఫీ మధ్యలో నిలిపివేశారని, రబీ రైతు భరోసా 4 ఎకరాలకే పరిమితం చేశారని తెలిపారు. అధికారం వచ్చిన వెంటనే రైతు భరోసా పై రైతుల సహాయ తీసుకొని వాటిని కూడా అమలు చేయని పరిస్థితి ఉందన్నారు. వ్యవసాయ కూలీలకు కూలి భరోసా ఊసే ఎత్తడం లేదన్నారు. పథకాలు పెట్టడం కాదని, వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం పథకాల అమలు చేయని కారణంగానే అధికారంకు దూరమైందనే విషయం గుర్తెరగాలని హితవు పిలికారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని వాటి అమలుకు సీపీఎం పోరాటాలు చేస్తుందని తెలిపారు. ఈ తరగతులకు ప్రిన్సిపాల్ గా మండల కార్యదర్శి కె నరేంద్ర వ్యవహరించగా, కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, దుగ్గి కృష్ణ, మండల నాయకులు వజ్జా రామారావు, కొండబోయిన ఉమావతి, తలారి దేవ ప్రకాష్, పండగ కొండయ్య, బానోత్ బన్సీలాల్, కేసగాని ఉపేందర్, గుర్రం వెంకటేశ్వర్లు, కరపటి సీతారాములు, ముండ్ల ఏకాంబరం, భూక్య లక్ష్మణ్, ఇస్మాయిల్, అజ్మీర శోభన్, కేసగాని రామ్మూర్తి, యనమగండ్ల రవి, కల్తీ రామచంద్రయ్య, షేక్ సిలార్ సాబ్, ఈసం వెంకటేశ్వర్లు, ధరావత్ వినోద్ , బాదావత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి..



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..

కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలను అవలంబి స్తున్న మతోన్మాద బీజేపీ ప్రభుత్వాన్ని ఎండకట్టలని ఈ నెల(జులై) 9 న దేశవ్యాప్త నిర్వహించే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని అఖిలపక్షం డిమాండ్ చేశారు.స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయం వద్ద అఖిలపక్ష సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. సిపిఐ నాయకులు స్వర్ణ రమేష్ అధ్యక్షతన ఏర్పాటైన ఈసమావేశంలో కార్మికులు రైతాంగం పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక విధానాల వలన కార్మికులు రైతులు గ్రామీణ ప్రాంత ప్రజలు అసంఘటిత కార్మికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.ఎన్నికల ముందు ఎన్నో వాగ్దానాలు చేసి పేద ప్రజల బ్రతుకులు మారుస్తాన్నాన బిజెపి అందరినీ మోసం చేస్తూ కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజా వ్యతిరేక విధానాలు చేస్తున్న బిజెపిని ఎండగట్టే దానికోసం బిజెపిఏతర అఖిలపక్ష పార్టీలు నిర్ణయించాయి. సిపిఐ సిపిఎం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మాస్ లైన్ ,బి ఆర్ ఎస్ మరియు అనుబంధ సంఘాలు పాల్గొని రైతు సంఘం కార్మిక సంఘాలు పాల్గొని జయప్రదం కోసం చర్చించి జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి సిపిఎం నాయకులు తాళ్లపల్లి కృష్ణ సిపిఎం మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు సిపిఐ మండల నాయకులు తోటపల్లి సీతారాములు రైతు సంఘం మండల అధ్యక్షుడు తండు సోమయ్య బి ఆర్ఎస్ నాయకులు కిలారి కిరణ్ కుమార్ పాముల వెంకటేశ్వర్లు సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకులు ఎస్కే కాశీం అరుణోదయ నాయకులు బానోత్ కిషన్ మాస్ లైన్ మండల కార్యదర్శి తడిక మల్ల సీతారాములు పి వై ఎల్ మండల అధ్యక్షులు చల్ల ఉపేందర్ మరియు బోయినపల్లి శ్రీనివాసరావు గుగులోతు బాబు లింగాల చిన్నదానయ్య బానోత్ హరి చందు సలీం తదితరులు పాల్గొన్నారు.

## దేశభక్తి ముసుగులో అరాచకాలు సృష్టిస్తున్న బీజేపీ....సీపీఎం

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :

ఖమ్మం రూరల్ దేశభక్తి ముసుగులో అరాచకాలు సృష్టిస్తూ బీజేపీ తమ పబ్బం గడుపుకుంటుందని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్ అన్నారు.మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలోని ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్న ఖమ్మం రూరల్ మండల సీపీఎం శిక్షణ తరగతుల్లో రెండో రోజు ఆదివారం మతం-మతోన్మాదం అనే క్లాస్ ను బషీరుద్దీన్ బోధించారు.ఈ క్లాసులకు ప్రిన్సిపాల్ గా సీపీఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి వ్యవహరించారు.ఈ సందర్భంగా బషీరుద్దీన్ మాట్లాడుతూ...నేడు దేశంలో హిందూ మతం పేరుతో మతోన్మాదం పెట్రేగిపోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.హిట్లర్,ముస్సోలినిని ఆదర్శంగా తీసుకుని ఆర్ఎస్ఎస్,బీజేపీ దేశంలో మతకల్లోలాలు సృష్టించి ప్రజల మధ్య వైశ్యమ్యాలు సృష్టించి అధికారంలోకి వస్తున్నారని విమర్శించారు.బీజేపీ మతం పేరుతో మణిపూర్,గుజరాత్ లల్లో మారణహోమం సృష్టించిన యావత్తు దేశ ప్రజలు బాధితులకు అండగా నిలవకపోవడం బాధాకరమన్నారు.బిజెపి పాలించే రాష్ట్రాల్లో మతకల్లోలాలు అధికంగా జరుగుతున్నాయని లెక్కలతో సహా వివరించారు.ఫాసిజంను ఆదర్శంగా తీసుకొని నయా ఫాసిస్టు విధానాలతో దేశాన్ని పాలిస్తున్నారని,వాట్సప్




యూనివర్సిటీతో తప్పుడు వార్తలు ప్రచారం చేస్తూ,చరిత్రను వక్రీకరిస్తూ,ప్రజలను భ్రమల్లో ఉంచుతున్నారని దుయ్యబట్టారు. కులం,మతం,ప్రాంతం, దేవుళ్ళ పేరుతో ప్రజలను విభజిస్తూ ప్రజల్లో ఐక్యత లేకుండా విడగొట్టడం ఈ దేశానికి ప్రమాదకరమన్నారు. సోషలిజం,సెక్యులరిజం అనే పదాలను రాజ్యాంగం నుంచి తొలగించేందుకు బీజేపీ తీవ్ర ప్రయత్నాలు చేస్తుందని రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ,అగ్రవర్ణాల్లోని పేదలు ఐక్యంగా ఉండి రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని సూచించారు.పార్టీ నిర్మాణం అనే క్లాస్ ను....సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు బోధించారు.పార్టీ శ్రేణులంతా పార్టీ పద్ధతులకనుగుణంగా సైద్ధాంతికంగా బలంగా ఉండాలన్నారు.కులం, మతం,ప్రాంతం పేరుతో విడిపోతే ఎంత ప్రమాదమో వివరించారు.ఎన్నికల్లో సీపీఎం పార్టీ ఎత్తుగడలు,ప్రజల అపోహలు,బూర్జువా పార్టీల దుష్ప్రచారాలు సులభమైన పద్ధతిలో ఉదాహరణలతో సహా వివరించారు.అనంతరం శ్రేణులకు మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి కర్తవ్యాలను తెలియజేశారు.ఈ క్లాసుల్లో డివిజన్ కమిటీ సభ్యులు,మండల కమిటీ సభ్యులు,శాఖ కార్యదర్శులు,శాఖ సభ్యులు పాల్గొన్నారు.

## రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉంచాలి

**-అవసరం లేని ఎరువులు రైతులకు అంటగట్టడం విరమించుకోవాలి, -తెలంగాణ రైతు సంఘం**



వైరాసూర్యమేజర్ న్యూస్::-

రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉంచాలి అని, అవసరం లేని ఎరువులు రైతులకు అంటగట్టడం విరమించుకోవాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు అన్నారు. ఆదివారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో రైతు సంఘం మండల అధ్యక్షులు మల్లెంపాటి రామారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాంబాబు, చలపతిరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా యూరియా ఉత్పత్తి తగించి, సరఫరా లో కోత పెట్టుంతుంది అని అన్నారు, కేంద్ర ప్రభుత్వం సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు చేయకుండా ప్రైస్ డెఫిషియన్సీ పేమెంట్ స్కీం పీడీపీఎస్ విధానం ద్వారా ప్రైవేట్ సంస్థలను ప్రోత్సహించడం రైతులకు నష్టం అన్నారు, సాగర్ ఆయకట్టు , వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో సాగు నీరు సత్వరమే విడుదల కు చర్యలు తీసుకోవాలని కోరారు, ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే సర్వీస్ రోడ్డులు రైతులు పంట పొలాల్లో కు వెళ్ళుటకు ఏర్పాటు చేయాలి అని డిమాండ్ చేశారు,జిల్లాలో పెండింగ్ లో ఉన్న రైతు రుణమాఫీ పూర్తి చేయాలి అని కోరారు.ఈకార్యక్రమంలో రైతు సంఘం పట్టణ కమిటీసభ్యులుసాంబశివరావు, వీరభద్రం, కొత్తా సీతారామయ్య, శ్రీనాధ్, మధు,రవి,చలపతిరావు,రామకృష్ణతదితరులు పాల్గొన్నారు

## ప్రొఫెసర్ జయశంకర్, శ్రీకాంతాచారి విగ్రహాల ఏర్పాటుకు నిర్ణయం

**- నారాయణవరపు శ్రీనివాస్ జాతీయ బిసి సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు.**



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:ఆదివారం నాడు స్థానిక సత్తుపల్లి కేంద్రంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కార్యాలయంలో వివిధ సంఘాల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో పాల్గొన్న అని సంఘాలు సమిష్టిగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణం లో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి లా విగ్రహాలను ఏర్పాటు చేయుటకు నిర్ణయం తీసుకోవడం జరిగింది అని వారు తెలిపారు. అనంతరం జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ వారు ఒక కులానికో ఒక మతానికో సంబంధించిన వారు కాదని తెలంగాణ రాష్ట్రం ఉన్నంతకాలం తెలంగాణ రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో వారి చరిత్ర లిఖించబడుతుంది అని ఆ మహనీయులు యొక్క విగ్రహావిష్కరణను అన్ని వర్గాల ప్రజలను సమీకరించి ఈ కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహించబోతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మధుసూదన్ రాజు,లైబ్రేరియన్ రామకృష్ణ, తూముల నాగచారి, వెలిశాల నాగేంద్ర చారి,బాణాల సత్యనారాయణ, డి ఎన్ వి చారి, మల్లెల శ్రీనివాసరావు,మరీదు ప్రసాద్,భరత్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వ పాలన...

**-డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు**
**-నిరుపేదలకు 22 వేల 500 కోట్లతో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, -మహిళలకు 5 సంవత్సరాల్లో లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ**
**-8 వేల కోట్ల రూపాయలతో యువ వికాసం పథకం అమలు**
**-ముదిగొండ మండలంలో పర్యటించి రోడ్డు అభివృద్ధి, లైబ్రరీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి ముదిగొండ మండల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసిన డిప్యూటీ సిఎం.**









ఖమ్మం బ్యూరో / ముదిగొండ,

సూర్య మేజర్ న్యూస్ జూలై- 06:

నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పాలన సాగిస్తున్నదని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు ఆదివారం ముదిగొండ మండలంలో పర్యటించారు. పెదమండవ గ్రామంలో 11 కోట్లతో చేపట్టిన పెదమండవ నుండి వల్లభి ఆర్ అండ్ బి రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. బాణాపురం గ్రామంలో 10 లక్షలతో నిర్మించనున్న లైబ్రరీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం వనంవారి కిష్టాపురం లోని ఎస్.వి. కన్వెన్షన్ హాల్ లో 541 మంది ముదిగొండ మండల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఒక్కో నియోజకవర్గానికి 3 వేల 500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇండ్లను 22 వేల 500 కోట్లతో మొదటి విడతలో ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. గత పాలకులు 10 సంవత్సరాల పాటు పాలన చేసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి పేదలకు అందించడంలో వైఫల్యం చెందారని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఖమ్మం నుంచి ఆదిలాబాద్ కు పాదయాత్ర నిర్వహించిన సమయంలో పేదలకు ఇచ్చిన మాట నేడు నెరవేరుస్తున్నామని అన్నారు. నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. గౌరవప్రదంగా గడిపేందుకు సొంతింటి అవసరం చాలా ఉందని అన్నారు.తొలి ఏకాదశి వంటి పండుగ రోజు నాడు పేదలకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రతి రూపాయి ఆదా చేస్తూ పేదలకు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. రేషన్ కార్డుదారు కుటుంబాలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, అనారోగ్యంతో బాధపడే పేదల కోసం ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు చేశామని అన్నారు.10 సంవత్సరాల పాటు గత ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు అందించలేదని, ప్రజా ప్రభుత్వం సంవత్సరానికి 20 వేల కోట్ల వరకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని, 5 సంవత్సరాల పాటు మహిళలకు లక్ష కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయనున్నట్లు అన్నారు. మహిళలకు రాష్ట్రంలో ఎక్కడికి ప్రయాణం చేసినా ఉచితంగా వెళ్ళే విధంగా ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని తెలిపారు. పిల్లలకు ఆంగ్ల బోధన విధానంలో విద్య అందించేందుకు యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం జరుగుతున్నాయని అన్నారు. 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ గృహాలకు సరఫరా చేస్తున్నామని అన్నారు. 21 వేల కోట్ల రూపాయలతో రైతులకు 2 లక్షల రుణ మాఫీ పూర్తి చేశామని అన్నారు. రైతుకు పెట్టుబడి సహాయం క్రింద ఎకరానికి 12 వేల రూపాయల రైతు భరోసా అమలు చేస్తున్నామని మొదటి విడత 9 రోజులలో 9 వేల కోట్లు చెల్లించామని, ఇప్పటివరకు మొత్తం 17 వేల 500 కోట్ల రూపాయలు అందించామని అన్నారు. భూమి లేని రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు.గురుకులాల్లో 40 శాతం డైట్ చార్జీల పెంపు, 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, రాజీవ్ యువ వికాసం క్రింద 8 వేల కోట్ల రూపాయలతో స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గిరిజనులకు ఇందిరా గిరి జల వికాసం పథకం క్రింద పోడు భూముల అభివృద్ధి, సోలార్ విద్యుత్ పానెల్స్ ఏర్పాటు చేశామని అన్నారు. రెప్ప పాటు కూడా కరెంటు పోకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. వ్యవసాయ పంపు సెట్లకు ఇప్పటి వరకు 17 వేల 500 కోట్ల రూపాయలు ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం 6 వేల కోట్లు చెల్లించామని అన్నారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కారణంగా పేదలకు మిగులుతున్న డబ్బులు జాగ్రత్తగా జమ చేసుకుంటే పేదరికం తగ్గిపోతుందని అన్నారు. పేదలు సొంత ఇంటి నిర్మాణం పూర్తి చేసుకుని గృహ ప్రవేశానికి పిలిస్తే తప్పనిసరిగా వస్తామని అన్నారు.లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను నాణ్యమైన సామాగ్రి వాడుతూ చేపట్టాలని, 10 కాలాల పాటు మనం నిర్మించిన ఇండ్లు మనకు ఉపయోగపడాలని, ఇంటి నిర్మాణానికి అవసరమైన సిమెంట్, స్టీల్, ఇటుకలు వంటి సామాగ్రి ధరలు పెరుగకుండా మండల స్థాయిలో అధికారులు నియంత్రించాలని డిప్యూటీ సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్.ఈ. యాకోబు, హౌసింగ్ పి.డి. శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి ఎన్. విజయలక్ష్మి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సొంత డబ్బులతో రోడ్డుకు మరమ్మత్తులు చేపించిన కాంగ్రెస్ నాయకుడు ఉన్నం రాజశేఖర్





**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

ఖమ్మం నుండి వరంగల్ వెళ్ళే జాతీయ రహదారిపై దమ్మాయిగూడెం సమీపంలో ఉన్న రహదారిపై పడిన గుంతలను ఆదివారం సొంత నిధులతో మరమ్మత్తులు చేయించడానికి దమ్మాయిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్ శ్రీకారం చుట్టారు . రహదారి మొత్తం గుంతల మయం కావడంతో ఈ దారిన వెళ్ళే ప్రయా ణికులు. వాహనదారులు తీవ్ర ఇబ్బందులను గమనించిన ఉన్నం రాజ శేఖర్ సొంత నిధులతో మరమ్మత్తు పనులు ప్రారంభించారు. ఇదే మార్గం గుండా మోతాదుకు మించి అధిక బరువుతో అక్రమంగా వెళ్ళే ఇసుక టిప్పర్లు మరియు క్వారీ రాళ్ల తీసుకుపోయే భారీ వాహనాల వల్ల రోడ్డు మొత్తం గుంతల మయంగా మారింది. ఎలాగైనా దమ్మాయిగూడెం గ్రామ ప్రజల రహదారి కష్టాలు తీర్చాలని నిర్ణయించుకొని తన సొంత ఖర్చులతో ఆదివారం రోజు పనులు పూర్తి చేశారు.

## ప్రజల కష్టసుఖాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం

**-దోపిడి గురైన తెలంగాణ పునర్నిర్మాణం... దోచుకున్నవారు ఎంతటి వారైనా వదిలిపెట్టం**
**-రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో ప్రజల కష్టసుఖాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పాలు పంచుకుంటుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం తాళ్ల గూడెం గ్రామంలో పుచ్చకాయల వీరభద్రం నివాస గృహంలో ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గడిచిన పదేళ్ల లో తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్ఎస్ పాలకులు దోపిడికి గురి చేశారని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పునర్ నిర్మిస్తుందని తెలిపారు. రాష్ట్రాన్ని దోచుకు తిన్న వారు ఎవర్ని వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో లక్షలాది మంది ప్రజలకు కనీసం తిండి, గూడు లాంటి కనీస సౌకర్యాలు కల్పించటం కాంగ్రెస్ ప్రభుత్వం ముందున్న లక్ష్యమని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో దశలవారీగా పేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతుల అవసరాలను తీరుస్తామని సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిసిబి డైరెక్టర్లు మేకల మల్లిబాబు యాదవ్, బొర్రా రాజశేఖర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, కామేపల్లి సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దినేని నరసింహారావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, రామ్ రెడ్డి జగన్నాథరెడ్డి, బొడ్డు లక్ష్మీనారాయణ బానోత్ నరసింహ నాయక్ మేకపోతుల మహేష్ మాజీ ఎంపీపీ సరి రాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్రాచారి కి వైద్య పండిత" బిరుదు ప్రధానం

**-పారంపర్య వైద్యం లో ఘనత సాధించిన ఖమ్మం వాసి రామడుగు వీరభద్రాచారి**



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ పారంపర్య ఆయుర్వేద వైద్యులు రామడుగు వీరభద్రాచారి కి "వైద్య పండిత" బిరుదు లభించింది.తెలంగాణా పారంపర్య వైద్య మహా సంఘం ప్రథమ వార్షికోత్సవం, నిరంతర పారంపర్య ఆయుర్వేద వైద్య విజ్ఞాన సదస్సు జూలై 4,5,6 తేదీలలోయాదగిరి గుట్టలోని అఖిల భారత పద్మ శాలి అన్న సత్రంలో సంఘం అధ్యక్షులు దొంత యాత్రి మహర్షి అధ్యక్షతన జరిగాయి.ఈ సందర్భంగా ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ పారంపర్య ఆయుర్వేద వైద్యులు,జాతీయ పారంపర్య వైద్య మహా సంఘం కార్యవర్గ సభ్యులు తెలంగాణా పారంపర్య వైద్య మహా సంఘం గౌరవ సలహాదారువైద్య రామడుగు వీరభద్రాచారిగత 45 సంవత్సరాలనుండి పారంపర్య ఆయుర్వేద వైద్యునిగా అనుభవం సంపాదించుకుని వివిధ రకాల దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడుతున్న రోగులకు వైద్య సేవలందిస్తున్నందుకు గాను గౌరవ పురస్కారం "వైద్య పండిత" బిరుదును పారంపర్య వైద్యమహా సంఘం తెలంగాణా అధ్యక్షులు దొంత యాత్రి మహా రుషి, ఆంధ్రప్రదేశ్ పారంపర్య వైద్య మహా సంఘం,గౌరవాధ్యక్షులు చంద్రశేఖర రాజు ,ప్రముఖ పారంపర్య వైద్యులు జాతీయ పారంపర్య వైద్య మహా సంఘం ఉపాధ్యక్షులు ఎండి.జమాల్ ఖాన్ చేతుల మీదుగా ఆదివారం అందుకున్నారు. వీరభద్రాచారి ఇప్పటికే రెండు తెలుగు ఈ కార్యక్రమంలోఆంధ్రప్రదేశ్ పారంపర్య వైద్య మహా సంఘం గౌరవాధ్యక్షులు చంద్రశేఖరరాజు,తెలంగాణా సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ పంతులు రఘుపతి,స్థానిక శాసన సభ్యులు బీర్ల అయిలయ్య ,ఏపి,తెలంగాణా, కేరళ,కర్ణాటక,తమిళనాడు ఛత్తీస్ ఘడ్,జార?ండ్ తోపాటు పలు రాష్ట్రాలనుండి పారంపర్య వైద్యులు,వైద్య పండితులు పెద్ద సంఖ్యలో ఈ సదస్సుకు హాజరయ్యారు. వీరభద్రాచారి కి "వైద్య పండిత బిరుదు" సాధించటం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు. తను చేసిన కృషికి లభించిన గౌరవానికి వీరభద్రాచారి అతిథులకు కృతజ్ఞతలు తెలియజేశారు.